అనుభవ పశువైద్య చింతామణి
650 పేజీలు. 125 సోలోలు, పుస్తకాని కైనం. వాల్టర్ యేడెల్ల శ్రీరాములుచౌదరి గారిచే దురల ముద్రింపబడెను. కొలది ప్రతులు మాత్రమే. ఈ గ్రంథము. మా ఫార్మసీలోనున్నవి చాలును.
వి. పి. పోస్టేజి రూ 11 -
సుధా దేవ పశుసైన్స్ ఫార్మసీ, మారీసుపేట, వెనాలి.

ఆంధ్రపత్రిక.

316326

The Andhra Patrika, Madras. | Regd. No. 1118. Vol 32. WEDNESDAY. 5th September, 1945. No. 131. | వెల ఒకఅణా | Founder : K. Nageswara Rao.

మద్దూరి అన్నపూర్ణయ్య విడుదల
—2-వ పేజీ

వ్యవసాయ రాబడిపన్ను ఉపసంహరణ
—2-వ పేజీ

కమ్యూనిస్టులతో మార్షల్ చాంగ్ కైషేక్ ఒడంబడిక

కాంగ్రెసు వర్కింగ్ కమిటీ సమావేశం

పూనాలో ప్రయత్నాలు

['ఆంధ్రపత్రిక' విలేఖరి]

పూనా, సెప్టెంబరు 3: ఈ రోజు గాంధీజీ దర్శనార్థము చాలా మందివచ్చినారు. వారిలో ఆచార్య నరేంద్ర దేవ్ అనే ఆయన ముఖ్యుడు. ఆయన సోషలిస్టు నాయకుడు. అల్లమఖ్రుకి ప్రతినిధి. దేవ్‌తోపాటు ఇంకొకముగ్గురు సోషలిస్టులున్నూ వచ్చినారు. వీరు గాంధీతో భారత రాజ్యాంగ ప్రణాళికనుగురించి చర్చించినారు.

గాంధీజీ దర్శనానికి వచ్చినవారిలో కమలనయన బజాజ్ ఒకడు, ఇంకా ఆర్. డి. బిర్లా, శాంతికుమార్ మోరార్జీ, శ్రీమతి అమృతకౌర్ ఆనందాచార్య, కృపలాని, మహారాష్ట్ర రాష్ట్రీయ కాంగ్రెసు కమిటి అధ్యక్షుడు యస్. వి. గాడ్గిల్ వచ్చినారు. వీరందరున్నూ సర్దార్ పటేలునున్నూ కలుసుకొన్నారు. కాంగ్రెసు వర్కింగు కమిటీ సభ్యుల రాకను గురించి వీరి ఆహ్వాన కార్యక్రమాన్ని గురించి చర్చించినారు. ఇదివరకే గాడ్గిల్ మౌలానా ఆజాద్‌ను యింకా యితర సభ్యులను మహారాష్ట్ర రాష్ట్రీయ కాంగ్రెసు కమిటి వారి అతిథులుగా ఉండమని కోరినట్లు చెప్పినారు. వర్కింగ్ కమిటి సభ్యులు పూనాలో ఒకవారము రోజులు ఉంటారని తెలుస్తూఉంది.

'బోస్ మరణవార్త నమ్మలేకపోతున్నాను'

సయాం సహాయసేనాని ప్రకటన

కాండీ, సెప్టెంబరు 3: లెఫ్టినెంట్ జనరల్ ఆర్జీ సేనా నారంగ్ అనే అతడు సయాం ధళాలకు సహాయ సేనాధిపతి. ప్రస్తుతం ఇక్కడికి మిలిటరీ రాయబారవర్గంలో వచ్చాడు. ఈ రోజు జరిగిన పత్రికా ప్రతినిధుల సమావేశంలో ఇలా తెలియజేశాడు. "విమాన ప్రమాదంలో సుభాస్‌చంద్రబోసు మరణించాడనే ఊహను వార్తను నమ్మడం కష్టంగా వున్నది. ఇందుకు ఒకేఒక చిన్న కారణం వున్నది. ఇదివరలో బోసు మరణానికి సంబంధించిన వార్తలు చాలా విని వుండడమే కారణం."

జపాను ప్రజల దుర్భర స్థితి

40 లక్షలమంది నిరుద్యోగులు

లండను, సెప్టెంబరు 3: జపానులో ఇప్పుడు మొత్తము జనసంఖ్య 7 కోట్ల 40 లక్షలున్నది. చైనా నుండియు మంచూరియా నుండియు, కొరియా నుండియు, ఫార్మోజా నుండియు జపానుసైన్యం స్వదేశానికి తిరిగివస్తే వెరశి జనసంఖ్య 8 కోట్లు కాగలదు.

జపానుకు ఆహారపదార్థముల దిగుమతి నిలిపివేయబడినది. అందువల్ల బియ్యం గోధుమలు, బార్లీ, బంగాళాదుంపలు ప్రజలకు చాలినంత సప్లయికాజాలవు. దేశము సప్లయి ప్రమాణం ఇంకా తగ్గింపబడును. యుద్ధంలో చేరిన వారు 100 లక్షలమంది ఒక్కసారిగా నిర్వ్యాపారులై తిరిగి యింటికివస్తారు. సైనికులుగా పనిచేసేవారే 30 లక్షలమంది ఉన్నారు. ప్రస్తుతము 30 లక్షలమంది సైనికులు తిరిగివస్తారు. మొత్తముమీద ఒక కోటిజనం ఒక్కసారిగా స్వదేశానికి తిరిగి వస్తుంది. 1930 సం॥పు ఆర్థిక పరిస్థితులను బట్టి లెక్కచూస్తే జపానులోని మొత్తము జనసంఖ్యయను 7 కోట్ల 90 లక్షలలోను 40 లక్షలమంది యుక్తవయస్కులకు పని పాటులు ఉండవు. వారందరికి జీవనోపాయములు లేకపోవుటవల్ల ఆర్థిక గురుతర ఏర్పడగలదు. స్వదేశంలోనే యుద్ధానంతర పరిశ్రమలలో పనిచేసేవారందరికీ యీ మందు పనిపాటులుండవు. "జపానులోని నెలామియుంలోని" అనే పత్రికయున్నూ "మాయించీషింబున్" అనే పత్రికయున్నూ యిలా వ్రాసినది. శరణాగతి పత్రములోని షరతులకు జపానువారు చాలా విశ్వాసముతో అంటిపడి ప్రవర్తించాలి. జనరలు మాకార్థరుగారి ఆజ్ఞలను ప్రజలందరు శిరసావహించాలి. జపానువారిని గూర్చి మిత్రమండలి అధికారులకు అనుమానాలు కలుగనీయరాదు. ఇంకా ముప్పుదు చాలా కష్టములను జపానువారు భరించాలి. ఆ కష్టములను భరించుటవల్లనే ఆత్మగౌరవం నిలుపబడ్డాయి.

శాసనసభలరద్దు విషయంలో గవర్నర్ల భేదాభిప్రాయాలు

సోషలిస్టుపార్టీపై త్వరలో అంక్షరద్దు

బొంబాయి, సెప్టెంబరు 4: రాష్ట్రీయ శాసనసభలను ఎన్నికలకు పూర్వము రద్దుచేసేవిషయములో వివిధరాష్ట్ర గవర్నరులకున్నూ అభిప్రాయభేదాలు ఉన్నట్లు రూఢిగా తెలుస్తూఉంది.

బొంబాయి గవర్నరున్నూ యిప్పుడు బ దిలీ అయ్యారుగా ఉంటూ ఉన్న సర్ జాక్‌కాల్‌విల్లి, ఎన్నికలు జరిగి ఫలితము తెలిసే పర్యంతము కాంగ్రెసువారు అధికారములో ఉండవలెనని అభిప్రాయపడ్డట్లు తెలుస్తూఉంది. అనగా ఇంగ్లాండులో చర్చిల్ ప్రభుత్వమువారు ఎన్నికలు జరిగే పర్యంతమున్నూ అధికారములో ఉన్నట్లుగా కాంగ్రెసువారు యిక్కడ ఎన్నికలు జరిగేటంతవరకున్నూ కనీసముమూడు నాల్గు మాసములు అధికారములో ఉండవలెనని ఆయన అభిప్రాయము. వేవెల్ ప్రభువు ఈ విషయము యిదమిత్థముగా నిర్ణయము చేయలేకపోయినాడట. ఏమైనప్పటికిన్నీ విషయము అంతా యీవారాంతానికి బయటపడుతుంది.

కాంగ్రెసు సోషలిస్టుపార్టీ వారిమీద నిషేధాజ్ఞను తొలగించే విషయము యీ వారములో సెంట్రల్ గవర్నమెంటు వారు ఆలోచిస్తారని తెలుస్తూ ఉంది. ఈ విషయములోకూడా గవర్నరుల సమావేశములో అభిప్రాయభేదాలు తెలియచేసినారు. కొద్దిరోజులలో ఈ విషయాన్ని గురించి రాష్ట్రీయ ప్రభుత్వాలవారు వారి యిష్టమువచ్చినట్లుగా చేయడానికి అంగీకరిస్తారని తెలుస్తూ ఉంది.

వేవెల్ ప్రభువు లండను సంప్రదింపుల వల్ల ఏదో జరుగుతుందనే అభిప్రాయము కాంగ్రెసువారికి లేదు. ముస్లిం లీగువారికిన్నీ లేదు. ప్రస్తుతపు ఇండియామంత్రి పెథిక్ లారెన్సుకు భారతదేశము అంటే అభిమానము ఉన్నప్పటికిన్నీ ఆయనప్రధానామాత్యుడు అట్లీ అనుసరించాలనే నడుస్తూఉన్నాడు. ఆ అట్లీ మహాశయుడూ భారతదేశ సమస్య విషయములో వనకడుగువేస్తున్న సంగతి అందరికీ తెలిసిందే. ఇక సర్ స్టాఫర్డ్ క్రిప్సు ఇంకా సరిహద్దు రాష్ట్రాలవారు భారత ప్రభుత్వములో ఉండడము కానీ ఉండకుండాపోవడము కానీ, నిర్ణయించుకొనే హక్కువిషయము తేలే పర్యంతమున్నూ భారతదేశానికి స్వపరిపాలనార్హత లేదనేవాదములోనే ఉన్నాడు. రెండు ఐర్లాండులు లేవా అనే అభిప్రాయము వైపుకు ఇంగ్లీషువారి అభిప్రాయము వెళ్లుతూ ఉందని తెలియవస్తూ ఉంది.

"దూరప్రాచ్యంలో చైనా ఉత్కృష్టరాజ్యంగామారాలి"

ఏకపక్షపరిపాలన రద్దు: ప్రజాస్వామ్యస్థాపన సంకల్పం

లండన్, సెప్టెంబర్ 4: జనరలిస్సిమో చాంగ్ కైషేక్ కమ్యూనిస్టు నాయకుడైన జనరల్ మోట్సే టుంగ్‌తో ఒక తాత్కాలిక ఒప్పందం చేసుకొన్నాడనీ, ఏకపక్ష పరిపాలన రద్దుచేసి పశ్చిమ ప్రజాస్వామ్యపద్ధతిన ప్రభుత్వ మేర్పరుపదలచితినని ప్రకటించినాడనియూ, ఇట్టి కొన్ని ఇతరసంస్కారములనుకూడ అమలుజరుపనున్నాడనియూ, రాయిటర్ ప్రత్యేకవిలేఖరి నూన్ కాంపెబెల్ కేబుల్ పంపాడు.

దూరప్రాచ్య మందుచైనాను ఉత్కృష్ట ప్రజాస్వామ్యదేశముగా నొనర్చు నుద్దేశ్యముతో జనరలిస్సిమో మూడుఅంశములుగల ఒక శాంతిప్రణాళికను తయారుచేసి దానిని ప్రకటించినాడు:

ఈ శాంతి ప్రణాళిక క్రింద పేర్కొనబడి మూడు అంశములమీద నాధారపడి యున్నది.

(i) అమెరికా బ్రిటన్లు అవలంబించిన మార్గము ననుసరించి రాజ్యాంగ సంస్కరణ మొనర్చుట.

(ii) చైనాలో అంతటా ఒక ఏడాది పాటు (కన్‌స్క్రిప్షన్) నిర్బంధ సైనిక సేవావిధానాన్ని ఆపివేయుట; జపాన్ ఆక్రమించిన రాష్ట్రాలలో భూమిస్తును ఒక ఏడాదిపాటు రద్దుచేయుట.

(iii) చైనా సేద్యగునకు సుస్థిరకల్పించుట.

దేశంలోని వివిధసేనలకు సమానహోదా ఇచ్చి సమంగా ఆదరిస్తామని అతడు వాగ్దానమిచ్చాడు. గత ఇరువది ఏళ్లుగా సేనలలో వర్తిస్తూవచ్చిన విభేదము రద్దుచేయబడినది; అనగా ప్రభుత్వశాఖ (కామింటాంగ్) అనే విడిసంస్థ ఇప్పుడు లేదు.

సేనలనన్నియూ కేంద్రప్రభుత్వవశమున నుండవలెననియూ, దేశంలో ఏ పక్షానికి స్వంతసేనలు ఉండకూడదనిన్నీ అతడు విజ్ఞప్తిచేశాడు. (2 వ పేజీలో)

"దేశరక్షణ నిబంధనలు కేవలం న్యాయవిరుద్ధమైనవి"

ఆచార్య కృపలానీ తీవ్ర నిరసనము

పూనా, సెప్టెంబరు 3: కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఆచార్య జే. బి. కృపాలనీ గారు నేడు పూనాలో విద్యార్థుల భయందుపన్యసించుచు జే. ర. నిబంధనలు అక్రమమైనవనియు, రాజ్యాంగ విరుద్ధమైన చట్టములనియు, న్యాయశాస్త్రము విషయమై ఈనాటివారికెగల భావములకు వ్యతిరేకమనియు చెప్పిరి. 'భారత ప్రజలకు గల కొద్ది పౌరస్వాతంత్ర్యములను అవి లేకుండచేసెను. అవి ప్రజలను నిరంకుశ పరిపాలనమునకు గురికావించెను. డిఫెన్సు ఆఫ్ ఇండియా రూల్సు అనుటకు బదులు నిజముగా వానిని 'అఫెన్సు ఆఫ్ ఇండియా' రూల్సు అని పిలిచియుండవలసినది. వారు మనకు కోపము కలిగించుచున్నప్పుడు విదేశీయులై, దేశశత్రువులైనప్పుడు ఆంగ్లేయులు దేశరక్షణమును గూర్చి యెట్లు మాటాడగల్గుదురు. ఈనాడు అవసరమైనది ఆంగ్లేయులు దేశరక్షణమును రక్షించుట అని ఆచార్యుడనెను. 'కుక్కకు మంచి పేరుపెట్టి దానిని ఒక స్త్రీ ఒడిలోపెట్టుట ఆంగ్లేయుల ప్రకృతి. బ్రిటిషు సామ్రాజ్యతత్వము ప్రజాస్వతంత్రాలకు మూలమైనదనియు, జపానీయులు ఫాసిస్టులనియు చెప్పుచున్నారు. ఇండియాకు వచ్చిన ప్రతి గవర్నరు జనరలు మనకు సంస్కరణలిచ్చు విషయమై మాట్లాడియున్నాడు. కాని ఆతడు నిజముగా మనకిచ్చినది పాత బానిసత్వమే. కొత్త రూపములోమాత్ర మిచ్చెను. గత యుద్ధము నూతన ప్రపంచవ్యవస్థ నేర్పరచుటకు గావింపబడెనని, ఇతర ప్రజలను పీడించుటకు, సామ్రాజ్యములను రక్షించుకొనుటకు కావని వారు చెప్పిరి. ఏపార్టీకి కెందిన బ్రిటిషువారైనను అభివృద్ధి నిరోధకులు, సామ్రాజ్యవాదియైనయున్నాడు. ఈనాడు ఆంగ్లదేశము నందలి ప్రజాసత్తాక ప్రభుత్వము భారతదేశమునందలి నిరంకుశత్వమునకు అనుగుణముగా ప్రవర్తించుచుండెను లేపు ఆంగ్లదేశమునందలి కమ్యూనిజము విదేశముల యందలి తమ సామ్రాజ్యతత్వమునకు అనుగుణముగా ప్రవర్తించును నేడు కాంగ్రెస్ నాయకులు బ్రిటిష్ పాలనమును ప్రాంత కాంగ్రెసువాదులు తలచినట్లు వైవ నిర్దేశ్యమైనదిగా భావింపక సైతాను ప్రభుత్వముగా భావించుచుండిరి.

ప్రజాసత్తాక ప్రభుత్వము, పౌరస్వాతంత్ర్యములు పైదోడుగా నుండును నాగరిక జాతియందలి ప్రతి వ్యక్తికి తన అభిప్రాయములు స్వేచ్ఛగా వెల్లడించు స్వాతంత్ర్యము, సంఘములుగా చేరు స్వాతంత్ర్యము వుండవలెను వ్యక్తుల పౌర స్వాతంత్ర్య హక్కులను యే ప్రజాస్వామిక ప్రభుత్వమైనను అంగీకరింపవలెను. అసాధారణ సమయములలోనో, విషమ సమయములలోనో తమ నిబంధనలలో కొన్నిటిని రద్దుచేసి కొనుహక్కు ప్రజాసత్తాక ప్రభుత్వమునకు కలదనుట నిజమేకాని యిట్లు చేయుటలో గూడ యేదో ఒకపద్ధతి నవలంబించుట అవసరము భారతదేశములో మనకు నిబంధనలను రద్దుచేయు అధికారము లేకుండెను. ఆ నిబంధనలనుచేసిన కార్యవర్గమువారు గూడ 'ప్రజాప్రతినిధులు కాకుండిరి. నియమనిబంధనలు, చట్టములు ప్రజలకొరకు యేర్పడియుండవలెను గాని, ప్రజలు నిబంధనలకొరకు, చట్టములకొరకు వుండరాదు. రాజ్యాంగ విధానముల ప్రధాన సూత్రముల ననుసరించి చట్టములు చేయవలెను. ఇట్లు కానియెడల అవి నిరంకుశమైనవిగాను. క్రూరమైనవిగాను వుండును ప్రజాప్రభుత్వ ఆశయములు నిష్ఫలమైనవగును.' అని ఆచార్యుడనెను

ఇండియా లీగ్ రాయబారం

పెథిక్ లారెన్స్‌వద్దకు

లండను, సెప్టెంబరు 3: ఇండియా లీగ్ పార్లమెంటరీ కమిటీసభ్యులు త్వరలో పెథిక్ లారెన్స్‌వద్దకు రాయబారం వెళ్లుతారని తెలుస్తున్నది.

ఈ రాయబార వర్గంతో సంప్రతించడానికి ఇండియామంత్రి పెథిక్ లారెన్స్ అంగీకరించాడని వి. కె. కృష్ణమీనన్ గారు తెలియజేస్తున్నారు. భారతసమస్య విషయమై భావి పరిష్కార విధానాన్ని వీరు లార్డు పెథిక్ లారెన్స్‌తో చర్చిస్తారు. లెజినాల్డు సోరెన్సన్, విలియం డోబీ, (ఇండియాలీగ్ అధ్యక్షుడు) అలెగ్జాండర్ స్లోయన్, డబ్ల్యు. జి. కోడ్, పి. జి. బార్‌స్టో మొదలైనవారు ఈ రాయబారంలో వుంటారు.

లండన్‌లోని మిగతా భారతీయ సంస్థలవారు కూడా ఇండియామంత్రిని కలుసుకోడానికి ఆలోచిస్తున్నారు.

భారతదేశంపై జపాను దండయాత్ర

నిజవార్తలపై సెన్సార్‌షిపు

రంగూను, సెప్టెంబరు 2: బర్మానుంచి వచ్చేవార్తలకు ఇక బ్రిటిషుకంట్రోలు లేదు. ఇప్పుడు కొన్నివిషయములు గడచినయుద్ధమునుగూర్చి తెలియవచ్చినవి.

1944 సం॥ మార్చినెలలో జపానుసేనలు బ్రిటిషుయిండియాపై దండెత్తియుండెను, కాని బ్రిటిషు అధికార్లు ఆ మాట అసత్యమని ఖండించారు. అమెరికాలో న్యూయార్కులోని పత్రికలలో అప్పుడు "జపానువారు ఇండియాపై దండెత్తిరి." అనే శీర్షికతో వార్తలు ప్రకటింపబడెను. మనిపూరు సంస్థానంలోనికి మాత్రమే జపానుసేనలు వచ్చినవని బ్రిటిషు అధికార్లు వెల్లడించి తప్పించుకొన్నారు. కాని, జరిగినవిషయమేమిటంటే, జపానుసేనలు అప్పుడు బెంగాలు అస్సాం శైలునూర్గం వరకు ముందుకు చొచ్చుకొనివచ్చాయి.

అడ్డెల కంట్రోలు శిక్ష

ఎన్. ఇ. నీలకంఠనుగారు, ప్రాంబళం సరోజిని పీథియందు తెనయిల్లు రూ 30 అద్దెలకు భాడెఅయినపుడు, అధికారులకు తెలుపకపోవడ వేరమునకై మదరాసు మేజిస్ట్రీయుగారు ఇంగ్లీడ్డెల కంట్రోలు ఉత్తరువుప్రకారం రూ 25 జరిమానావిధించిరి.

దీర్ఘకాల ఉపయుక్తవిధానం

లండన్‌లో వేవెల్ సంభాషణలపై ఖరి

లండన్, సెప్టెంబరు 3: వైస్రాయి లార్డ్ వేవెల్ వచ్చేవారం ఆఖరులోగా ఇక్కడ తన సమాలోచనలను ముగించవచ్చునని రాయిటర్ రాజకీయ విలేఖరి ఫ్రేజర్ వైటన్ వ్రాస్తున్నాడు. బ్రిటిష్ మంత్రులు ఇప్పటివరకు వేవెల్‌తో జరిపిన సంప్రతింపులను గురించి, 4-వతేదీన వైట్‌హాలులో సమాలోచిస్తారు.

దీర్ఘకాల ఉపయుక్త పరిష్కారసాధన

(అమెరికాఅసోసియేటెడ్ ప్రెస్)

బ్రిటిష్ మంత్రులతో లార్డు వేవెల్ తిరిగి ఈ రోజు సంప్రతించాడు. ప్రతి మంత్రితోనూ వ్యక్తిగతంగా సాగించవలసిన సమాలోచనలు పూర్తి అయినవి కాబట్టి, ఇక మంత్రులందరితో సమష్టి సంప్రతింపులు జరపవలసి వుంటుంది.

భారతసమస్యా పరిష్కారానికి దీర్ఘకాల ఉపయుక్త విధానాన్ని సాధించడానికి ఈ సమాలోచనల ద్వారా నాయకులు ప్రయత్నిస్తున్నట్లు విచారించగా తెలుస్తున్నది.

వివిధ మతవర్గాల ప్రాతినిధ్యంతో కొత్త ప్రభుత్వాన్నిగాని, లేదా మంత్రివర్గాన్నిగాని స్థాపించే అవకాశం అట్టే కనిపించదు.

ఎన్నికలు పూర్తికాగానే, అసెంబ్లీ ప్రతినిధులందరినీ పిలిచి భారత జాతీయ సమస్యనుగురించి సమాలోచన జరపవచ్చు. ఈ సమాలోచనలే ప్రజాపరిషత్తు స్థాపనకు ప్రాతిపదికగా పరిణమించవచ్చు. ఈ వారాంతాన సమాలోచనలు పూర్తికాగానే, వైస్రాయి భారతదేశానికి తిరిగిపోతాడని అంటున్నారు.

ఇంకా ఐదేళ్లవ్యవధి

(రాయిటర్ ఏజెన్సీ)

లండను, ఆగస్టు 30: లండనులోని భారత రాజకీయ పరిశీలకులు భారత సమస్యా పరిష్కారానికి వైట్‌హాల్ అనుసరిస్తున్న విధానాన్ని సమర్థిస్తూ రాష్ట్రీయ శాసనసభలకు ఎన్నికలు జరపడం కార్మిక ప్రభుత్వం తలపెట్టిన తొలి చర్య అని అంటున్నారు.

తాత్కాలిక కేంద్రప్రభుత్వ స్థాపనకై తిరిగి సమాలోచనలు జరిపే ప్రసక్తి వుండదని తెలుస్తున్నది. కేంద్ర శాసనసభకు ఇప్పటిదాక ఎన్నికలు జరుపడంలో ఉద్దేశాలు పాత అసెంబ్లీని పునర్నిర్మించి ఉత్సాహాన్ని కలిగించడమూ, పర్యవసాన రాజ్యాంగ విధానానికి స్వరూపాన్ని నిర్ణయం చేయడమూ చూడవలసినదని ఇదే వర్గాల వారంటున్నారు.

వైట్‌హాల్‌తోనూ, బ్రిటిష్ పోర్టుహౌసుతోనూ బాగా పరిచయం ఉన్న ఒక భారత రాజకీయ సంఘం భారత రాజ్యాంగ స్వరూప నిర్ణయాన్ని సాధించడానికి ఐదు సంవత్సరాలకు మించిపట్టవచ్చునని అభిప్రాయ పడుతున్నది.

భారతీయులకు అదనపు మీటింగు హక్కు ఇవ్వడానికి కార్మిక ప్రభుత్వం ప్రతికూలంగా వున్నది. కాని, కొన్ని యుద్ధ భారతపక్షులవారు, కార్మిక ప్రభుత్వంలో ఇంకా ఒక నిర్ణయానికి రాలేదని అభిప్రాయ పడుతున్నారు. జిన్నా, అంబేద్కరులు కూడా అదనపు వోటింగు హక్కులు అవసరమని కోరితే బ్రిటిషు ప్రభుత్వం ఇందుకు పూనుకో వచ్చునని వీరి అభిప్రాయం.

వయోజను లందరికీ వోటింగు హక్కు వున్నట్లయితే, దాదాపు 12 కోట్లమంది భారతీయులు వోటర్లవుతారు. ఇప్పుడు 3 కోట్లమంది మాత్రమే వోటర్లు.

క్రిస్మస్ ప్రతిపాదనలనే ప్రాతిపదికగా పెట్టుకొని పరిష్కార విధానాన్ని సాధించ వచ్చుననీ, ప్రజా పరిషత్తు విషయంలో చాలా సూచనలు జరిగినవనీ, ఈ రాజకీయ వర్గాలవారు అంటున్నారు.

ఆరోపణలు

లండన్, సెప్టెంబరు 3: మాసిడోనియా ప్రజలను నానాబాధలు పెట్టినందుకును గ్రీసు యుగోస్లావియా సరిహద్దులో జరిగిన సంఘటనలను ఆక్షేపిస్తూను యుగోస్లావు ప్రభుత్వం గ్రీసు ప్రభుత్వానికి ఒక హెచ్చరికను, ఆందజేసిందని బెల్గ్రేడ్ రేడియో ప్రకటించినది. ఈ విషయములను మిత్రమండలి కమిషను విచారణ చేయాలని యుగోస్లావు ప్రభుత్వం కోరి అంగీకరించుకొని యున్నది. రాయిటరు.

సింగపూర్‌లో మిత్రప్రవేశం

'క్లియోపాట్రా' నౌకలో అడ్మిరల్ పవర్ రేవుచేరాడు

కాండీ, సెప్టెంబర్ 3: క్లియోపాట్రా అనే బ్రిటిష్ యుద్ధనౌకమీద బ్రిటిష్ యిస్టుయిండీసు నౌకాదళ స్థానమునకు సర్వసేనాని యగు అడ్మిరలు సర్ ఆర్థరుపవరు నేడు సోమవారం ఇండియను సైము ప్రకారము ఉదయము 11-40 గంటలకు సింగపూరు రేవులో ప్రవేశించినాడని అధికారరీత్యా ప్రకటింపబడినది.

మౌంటు బాటెనుగారు సింగపూరులో తమ కార్యాలయము నేర్పాటుచేసికొని అనట గవర్నమెంటు భవనంలో మకాము చేస్తారు. బుధవారంనాటికి అనటి గవర్నమెంటు భవనమును తమ మకాయునకై సిద్ధపరచవలసినదిగా ఉత్తరువుచేశారు) అని సింగపూరు రేడియో ప్రకటించింది. ఈరేడియో ఇంకా జపానువారి వశమందేఉన్నది. మలాకా జలసంధిలో అక్కడక్కడ నాటబడిన మందుగనులు ఇంకా పూర్తిగా తొలగింపబడలేదు. అవి పూర్తిగా తీసివేయబడిన పిమ్మట ఇంకా రెండురోజులకు మిత్రమండలి నావలు సింగపూరు రేవులోనికి రాగలవు.

బ్రిటిషువారు సింగపూరును ఖాళీచేసి విడిచిపెట్టి వెళ్లిపోయి యిప్పటికి మూడున్నర సంవత్సరములైనది. 1942 సం॥ ఫిబ్రవరి 15 తేదిని అనటి బ్రిటిషుసేన జపానువారికి లొంగిపోయెను.

పెనాంగు రేవును బ్రిటిషువారు ఆక్రమించుటకు జపానుసేనాని అంగీకరించాడు గత శనివారంనాడు నెల్సను స్ట్రీటుమీద ఒడంబడిక వ్రాసియిచ్చెను.

వచ్చి యీస్టు యిండీసులోని నాలాంగు రేవులోని జపానుసేనలు లొంగిపోయినవి. సింగపూరుకు 35 మైళ్లలో సాలాంగు ఉన్నది. బ్రిటిషు నౌకాసైన్యం యీ రేవును ఆక్రమించును.

జపాను పార్లమెంటు సమావేశం

జపాను చక్రవర్తి ప్రార్థనలు

లండను, సెప్టెంబరు 3: జపాను చక్రవర్తి రేపు టోకియో నగరంలో జపాను పార్లమెంటు సమావేశమును ప్రారంభింపనున్నారు. ఈ యుద్ధంలో, జపాను ఎందుచేత ఓడిపోయినదో ఆ వివరము లన్నియు జపాను పార్లమెంటు సమావేశములో బయల్పడును. జపాను చక్రవర్తి తన రాణితో సహా రాజవంశము తాలూకు ఆరాధన మందిరములకు వెళ్లి యుద్ధ సమాప్తిని గూర్చి రాజవంశ పితృదేవతలకు నివేదించుకొన్నారు. రాజుగారి చిన్న తమ్ములు మికాయిగారున్నూ, లుకా మట్సూగారున్నూ ప్రధాన మంత్రి హిగాషికునీగారున్నూ యితర అధికారులున్నూ రాజుగారి తల్లి తరఫున ప్రతినిధియున్నూ యీ ప్రార్థనలకు హాజరైనారు. రాజనగరులోని మూడు ఆరాధన మందిరములలో ప్రార్థనలు జరిగినవి. మిస్సూరీనావ మీద సంతకములు చేసిన జపాను సేనాధిపతి యుమాజుగారు కూడా ఆరాధనలకు హాజరైనారు.

బెంగాల్ కాంగ్రెసుసంఘ కార్యవర్గ తీర్మానములు

భారత రక్షణచట్టాన్ని యుద్ధము ముగిసినాకూడా ఇంకా అమలులో ఉంచినందుకు విమర్శిస్తూ ప్రభుత్వము వెంటనే దానిని ఉపసంహరించవలసినదని కోరారు; పౌరస్వాతంత్ర్యమును, వార్త, పత్రికా, సమావేశ స్వాతంత్ర్యాలను వెంటనే తిరిగి స్థాపించవలసినదని కూడా తీర్మానింపబడినది.

సంతాన ప్రదాయిని
మందు ఖరీదు రూ. 3 లు మాత్రమే
వివాహం ఐన తర్వాత చాలాకాలం వరకు బిడ్డలుకలుగని స్త్రీలు మా మందును వరసగా యేడురాత్రులు పుచ్చుకొన్న సంతానవతులగుదురు. 7 రోజులు భర్తసంబంధం లేకుండ మా "ప్రెగ్నాల్" వాడవలెను. 8 వ రాత్రినుండి నియమం అక్కరలేదు.
ఈ మందు వేలమంది స్త్రీలకు సంతానభిక్షపెట్టింది.
ఒక "ప్రెగ్నాల్" సీసాలో 7 మోతాదులుండును.
వెల రు. 2/8/- పోస్టేజి రు 0-9-0 వేరు.
ఆర్డర్లను యీ దిగువ అడ్రసుకు పంపుకోండి:—
లేడీ డాక్టర్, జెనానా దవాఖానా,
పి. డి. టి. పో. బా. 34, ఢిల్లీ. 1 (2-30)
LADY DOCTOR, ZENANA DAWA KHANA.
C. D. T. Post Box 34, DELHI.

గంటల పంచాంగం

పార్థివ సం॥ శ్రావణ బ॥ చతుర్దశి 1945 సం॥ సెప్టెంబరు 5 బుధవారం ఇ॥ వరు సా 6-23 మఘ తె 6-4 వర్జ్యం సా 5-34 మొ 7-14 కు.

బ॥ అమా సెప్టెంబరు 6 గురువారం ను॥ అమా॥ సా 4-5 పూర్వ ఫాల్గుని వర్జ్యం స 2-38 మొ 4-20 కు అమాతర్పణం.

ఆంధ్రపత్రిక

పార్థివ సం॥ శ్రావణ బ॥ చతుర్దశి బుధవారము

రక్షణ చట్టము

భారతరక్షణచట్టము భారత ప్రజాస్వాతంత్ర్యముపైన దాడి అని పండిత జనహరిలాలు నిర్వచించుటలో అతిశయోక్తి అణుమాత్రముకూడ లేదు. ఈ చట్టవిషయమున ఆయనచేసిన వ్యాఖ్యానము భారతప్రజల నిజ మనోగతాభిప్రాయమును వెల్లడిచేయుచున్నది. యుద్ధనిర్వహణ ప్రయత్న కార్యక్రమములు నిరోధములేక సాగుటకు, యుద్ధప్రమాదస్థితిని ఎదుర్కొనుటకుఈచట్టము నిర్మింపబడినది. శాంతి పరిస్థితులందే సామాన్య పౌరహక్కులు స్వాతంత్ర్యము లోపించిన ఈ దేశములో సర్వవ్యాప్తమైన ఈ చట్టము ఎంత ప్రమాదకరమవునో వేరుగ చెప్ప నవసరములేదు. దీనిని పురస్కరించుకొని చేసిన నిబంధనలు అనేక న్యాయస్థానములలో తీవ్ర విమర్శకు గురి అయినవి. ఫెడరల్ కోర్టు చట్టవిరుద్ధమని ప్రకటించిన దానిని ఆర్డినెన్సుద్వారా తిరిగి గవర్నరు జనరల్ చట్టసమ్మతమైన దిగ చేసెను. కేంద్ర శాసనసభ్యుడొకరు రక్షణచట్ట నిబంధనల దుర్వినియోగ విషయమున కోపము పట్టలేక, శత్రుదాడినుండి భారతదేశము, రక్షణ నిబంధనలతోనే రక్షింపబడుచున్నదా అని వ్యంగ్యముగ ప్రశ్నించెను. నాటిద్వారా లభ్యమయ్యే అధికారములు విచక్షణలేక ప్రయోగింపబడి,ప్రజలనే శత్రువులుగా పరిగణించునంత బాధాకరమైనవని ఆయన తాత్పర్యము. అదే భావముతో వీటిని భారతరక్షణ నిబంధనలని కాక, భారతదేశముపై దాడిచేయు నిబంధన లనవలెనని శ్రీ కృపలానీగారు చెప్పిరి.

కాబట్టి ఇంత తీవ్రవిమర్శకు నించకు పాత్రమైన ఈ రక్షణచట్టమును వెంటనే ఉపసంహరించుట ప్రభుత్వ కనీసధర్మము. యుద్ధకారణముగ నచ్చినదికనుక యుద్ధముతో అంతముందవలసి యున్నది. అయితే గత వారములో వచ్చిన వార్తనుబట్టి ఇది ఇంకనూ సంవత్సరన్నరకు పైగా ఉండునని తెలియవచ్చినది. అసలు యుద్ధము ముగిసిన ఆరుమాసములవరకే ఇది అమలులో నుండవలెను.

కాని అధికారరీత్యా కేంద్ర శాసనసభ ప్రకటన చేసినపుడే యుద్ధం ముగిసినట్లనే, ఆ తరువాత ఆరుమాసములవరకూ ఆమలులో నుండునని తెలుపబడుచున్నది. అయితే కేంద్రశాసనసభ ఈ విషయములో స్వతంత్రముగా ప్రవర్తించుటకు వీలులేదు. వీలున్నా లేకపోయినా, ఎన్నికలను నిర్ణయించుచూ చేసిన ప్రకటన ప్రకారము వచ్చే సంవత్సరముగానే శాసనసభ ఏమో జేశము కాదు. అంతవరకు ఈ విషయములో అభిప్రాయము తెలుపుటకు కూడ అవకాశములేదు. అంతే కాక యుద్ధం ముగిసినదని బ్రిటిషు పార్లమెంటు ప్రకటించేవరకు, భారతప్రభుత్వము కూడ ప్రకటించకపోవచ్చును. ఇది శాంతిసమావేశమునకు జరుగునో జరుగదో చెప్పుటకు వీలులేదు.

బ్రిటనులో కూడ ఈ విధమైన చట్ట మున్నదని చెప్పవచ్చును. కాని అక్కడ ప్రజావిశ్వాసమును బడిసిన బాధ్యతాయుతమైన ప్రభుత్వ మున్నందువల్ల అక్కడి పరిస్థితికి ఇక్కడి పరిస్థితికి పోలిక లేదు. ఈ దేశప్రభుత్వము కేవలము నిరంకుశ తత్వముతోకూడి, ప్రజాభిప్రాయమును శాసనసభలను లెక్కచేయునది కాదు. కాబట్టి ఈ విధమైన చట్టమును బాధ్యతాయుతమైన ప్రభుత్వము, అమలు జరుపుటకు, బాధ్యతారహితమైన ప్రభుత్వము అమలుజరుపుటకు ఎంతో తారతమ్యమున్నది. బ్రిటనులో అపుడే ఈ విషయమై ఆలోచనలు జరుగుచుండుటేగాక, కేవలము ఆర్థిక విషయములలో అనవసరమైన నిబంధనలనే ఉంచదలచినట్లు తెలియజేయబడినది. కాని భారతప్రభుత్వము మాత్రము అట్టి సవరణ లేమీచేయక రక్షణ చట్టమును సంపూర్ణత్వముతోనే ఉంచదలచినట్లున్నది. బెంగాలు కాంగ్రెసు సంఘము సూచించినట్లు ఎన్నికల ప్రచారమునకు ఈ చట్టము నిరోధకముగ నుండక మానదు. ప్రజానాయకు లనేకులు ఇంకను విచారణలేక నిర్బంధమున నున్నారు. లాంఛనాయుతమైన నిబంధనలెన్ని ఉన్నప్పటికి, వాస్తవమునకు యుద్ధము ముగిసిపోయినదికాబట్టి దానిని వెంటనే ఉపసంహరించుకొనెదరని నమ్ముచున్నాము.

శాంతిభద్రతలను కాపాడుటకు మామూలు చట్టముల ప్రకారమే ఎన్నియో అధికారము లున్నవి.

కాంగ్రెస్‌పై అబ్దుల్ కయూము ఆరోపణ

డా॥ ఖాన్ సాహెబు సమాధానం

పెషావరు, సెప్టెంబరు 3: సరిహద్దు రాష్ట్ర ప్రధాని డా॥ ఖాన్‌సాహెబుగారు అసోసియేటెడ్ ప్రెసు ప్రతినిధితో ముచ్చటించుచు సిమ్లాసభ సమయమున కాంగ్రెసు బ్రిటిషు సామ్రాజ్య తత్వమునకు లొంగిపోయెనని అబ్దుల్ కయూముగారు గావించిన ప్రకటనను విమర్శించిరి. "సిమ్లాసభలో పాల్గొనుచుండిన వారికంటె యెక్కువగా యెవ్వరు యిందువిషయమై గుణదోష విచారణచేసి నిర్ణయము గావింపజాలరు. కాంగ్రెసుపై ప్రజలకు యిదివరకెట్టి గౌరవాభిమానము లుండెనో యిప్పుడు గూడా అట్టి గౌరవాభిమానములే యున్నవి. కొంత మంది వ్యక్తులు చేరుటవల్లను, కొంతమందిని వదలిపెట్టి జైళ్లుబట్టల్లను ఈ గౌరవాభిమానులకెట్టి భంగము కలుగ జాలదు. దుర్బల మనస్కులు వెళ్లిపోవుటవల్ల కాంగ్రెసుకు హానికలుగుటకు బదులు కొంత మేలే కలిగినది. ఇది కేవలము నా అభిప్రాయము మాత్రమేకాదు. అందరు ఈ విధముగానే తలచుచున్నారు." అని డా॥ ఖాన్‌సాహెబుగారనిరి.

కాంగ్రెసువదలి వెళ్లి అబ్దుల్ కయూంగారు గావించుకొన్న నిర్ణయము పై వ్యాఖ్యానము గావింప ఖాన్ అబ్దుల్ గఫూరుఖాన్‌గారు నిరాకరించిరి. 'ఈ విషయము పార్లమెంటరీ కార్యక్రమములో శ్రద్ధకలవారికి మాత్రమే సంబంధించియున్నది. ఈ కార్యక్రమముకంటె ఖుదాయిఖిద్మత్‌గారు ఈదృశములో వారు యెక్కువ శ్రద్ధకలదు' అని వారనిరి.

వ్యవసాయ రాబడిపన్ను

మదరాసు, సెప్టెంబరు 4: మదరాసు ప్రభుత్వంవారు వ్యవసాయ రాబడులపై పన్నువిధింపదలచి కొంతకాలం క్రిందట పెట్టిన ప్రతిపాదనను ప్రజాభిప్రాయార్థం ప్రకటించినందికి. దానిని ప్రభుత్వంవారు ప్రస్తుతం ఉపసంహరించుకొనవలసినట్లు తెలియుచున్నది.

మద్దూరి అన్నపూర్ణయ్యగారి విడుదల

ఇంకా 23 మంది కూడా

మదరాసు, సెప్టెంబరు 4: ఈ క్రింది రాజకీయ ఖైదీలను విడుదలచేయుటకు ఉత్తరువులను మదరాసు ప్రభుత్వం జారీ చేసియున్నది: వీరి సంఖ్య 24:

శ్రీయుతులు మద్దూరి అన్నపూర్ణయ్య అల్లూరి సత్యనారాయణరాజు పేట బాపయ్య, కే. కామేశ్వరరావు, యం. యం. లక్ష్మీపతి,ఆన్నె అంజయ్య, కాకాని వెంకటరత్నం, వి. ఆర్. చిత్రా, పుసులూరి కోదండరామయ్య, జి. రాజమన్నార్ చెట్టి, మాణిక్యం, ఆర్. యస్. నాథన్, టి. ఆర్. శివశణ్ముగతేవర్, ఆర్. కే. రామకృష్ణ, అబ్దుల్ రహమాన్ యం. యల్. ఏ., ముత్తురామలింగతేవర్, ఎం. ఎల్. ఏ., ఏ. యస్. కే. అయ్యంగార్, కే. మురుగేశన్, పి. రామమూర్తి, టి. ఆర్. సుబ్రహ్మణ్యం, యస్. యం. నరోలా, వి. రామనాథన్, కే. దామోదరన్, యస్. కే. వెంకటేశ్వరన్‌గార్లు.

వీరలు వేలూరు రాజమండ్రి జెయిళ్లనుండి విడుదలయ్యెదరు. మున్గురు డిటెన్యూలు మాత్రం యింకా నిర్బంధంలో నున్నారు.

శ్రీ ప్రతివాది భయంకర శ్రీరంగాచార్యుల డిటెన్షన్ ఉత్తరువు రద్దుకాలేదు.

బొంబయి అ. భా. కాం. కమిటీ సమావేశము

కాంగ్రెసుప్రచారకులకు మూడురూపాయలటిక్కెటు

బొంబాయి, సెప్టెంబరు 3: బొంబయి అ. భా. కా. కమిటీసభకు దేశమునందలి నానా దిక్కులనుండి వచ్చు కాంగ్రెసు ప్రచారకులను మూడు రూపాయల 'వర్కర్సుఫ్లాస్'తో లోపలికి వెళ్ళనిస్తారని నేను తెలియజేసితి. రాష్ట్రీయ కాంగ్రెసు కమిటీల తాలూకా ప్రచారకులు గ్యాలరీలోనికి రానిత్తురని అన్నిరాష్ట్రీయకాంగ్రెసు సంఘములకు తెలుపబడెను. 10 రూపాయలనుండి 250 రూపాయల వరకు ధరకల టిక్కెటులుగూడ కలవు. ఇవిగాక 500, ఒక వేయిరూపాయల 'జానేమను టిక్కెట్లు'గూడ జారీచేయబడును. ఈ టిక్కెట్లద్వారా వచ్చుద్రవ్యమును బొంబాయి రాష్ట్రీయ కాంగ్రెసు కమిటీ భవననిధికి యిచ్చినట్లుగా తలచెదరు.

అ. భా. కా. కమిటీసభ్యులుగాని రాష్ట్రీయసంఘముల వ్యవహర్తలుగూడ అ. భా. కా. కమిటీసభకు ఆహ్వానింపబడిరి. (అ. ప్రె.)

దియోబంద్‌లో పోలీసు కాల్పులు

ఒకని మరణము

సహారాన్‌పూరు, సెప్టెంబరు 2: నిమోబంధులో కృష్ణలీల ఉత్సవము జరుగుచుండగా ఒక మనీషుండి రాళ్లు రువ్విరి. ఊరేగింపులోని వారికి, కొందరు పోలీసులకు గాయములు తగిలెను. స్థితిగతులు విశేషంతప్పి పోవుచున్నవని తలచి పోలీసులు కాల్చిరి. తత్ఫలితముగా ఒకడు మరణించెను. ఇంకను వివరములు తెలియలేదు. దియోబంధులో హిందువులకు మహమ్మదీయులకు వైమనస్యము మేర్పడియున్నదని తెలియుచున్నది. (అ. ప్రె.)

టోకియో రేడియో మాకార్థరు ఉత్తరువు

న్యూయార్కు, సెప్టెంబరు 4: టోకియో రేడియోలో జపాను భాషలో నే జపాను వాణ్ణి సంఘములవారే ప్రచారము చేయవలెననియు మిత్రరాజ్యాల భాషలలో ఏవిధమైన ప్రచారములు జరుగరాదనియు జనరలు మాకార్థరుగారు ఉత్తరువు చేశారు.

స్పెయిన్ వార్తావిధానం

విరుద్ధపద్ధతులు

మాడ్రిడ్, సెప్టెంబరు 3: స్పెయిను విదేశాంగమంత్రి సెనార్ ఆర్టెల్టోమార్టిన్ అర్జెంటీనా తన విదేశీయవిధానాన్ని విరమించుకోవలసిన ప్రకటనను స్పెయినువార్తా పరిశీలకుడు యిటీవల 10 రోజులలో రెండో పర్యాయం పత్రికలలో పడకుండా అణచివేశాడని రాయిటరు ప్రత్యేకవిలేఖరి వ్రాస్తున్నాడు.

ఆగస్టు 20 వ తేదీని కామన్సుసభలో బ్రిటిషువిదేశాంగమంత్రి బెవిన్ స్పెయిను విషయమై చేసిన ప్రస్తావనకు సెనార్ మార్టిన్ ఆర్జెంటీనాలో నొసగిన ప్రత్యుత్తరం మొదటిమారు అణచివేశాడు. ఈవారాంతమున ఒక లిస్బన్ వార్తాపత్రికా విలేఖరితో ఆయనసంప్రతింపును యిపుడు రెండో పర్యాయం ఆపివేయడమైనది. స్పెయిను ప్రభుత్వం వార్తాప్రచారవిషయంలో ఉద్దేశ్య పూర్వకంగా యిట్టి రెండువిరుద్ధ పద్ధతులు అవలంబించడంచూచి యిక్కడి రాజకీయ వర్గాలవారు ఆశ్చర్యపడుచున్నారు. పొగరుపోతుగా వాగ్భేదాలను దేశీయులకు మాత్రమే ప్రసారంచేయడం నయవినయ భావాలను విదేశాలకు తెలపడం యీ రెండుపద్ధతులను సెన్సారు అవలంబిస్తున్నాడు.

విదేశాలలో యీ ప్రకటనలు యేభావమును కలుగజేస్తున్నవనే విషయమును స్పెయిను ప్రభుత్వం జాగ్రత్తగా గమనిస్తూఉందనియు, బ్రిటను అమెరికా ప్రభుత్వాలు సంతృప్తిపడునట్లు తెలిస్తే ప్రభుత్వవిధానం విశేషంగా మారక పోవచ్చుననియు భావింపబడుచున్నది. బెవిన్ ప్రసంగం జరిగిన తరువాత విదేశీయ ప్రభుత్వాలను తృప్తిపరచే స్వల్ప మార్పులు మాత్రం చేస్తే చాలునని క్యాబినెటులో వాదించిన వ్యక్తులమాటే నెగ్గుచున్నట్లు దోచుచున్నది. విదేశాలవారిని తృప్తి పరచుట కోసరం నామమాత్రమైన ఎన్నికలు యీ సంవత్సరాంత్యమున జరుపుటకు ఏర్పాట్లు జరుగుచున్నవి. ఓటర్లకు విచక్షణాధికారం లేకున్నప్పటికీ యీ ఎన్నికలు బ్రిటను అమెరికా ప్రభుత్వాలను తృప్తిపరచగలవని స్పెయిను ప్రభుత్వవర్గాలకు నమ్మకం కలదు. పత్రికలలో వార్తాప్రచురణ విషయంలో యున్నట్టి నిర్బంధాలు యేమాత్రం తగ్గలేదు. స్పెయిను ప్రజలకు ప్రపంచం యొక్క నిజవర్తమానము తెలియడం లేదు. ఫలాంగుపార్టీ అనుమతించే వార్తలే పత్రికలు ప్రచురింపవచ్చును. సెన్సారు యిష్టపడని ఎట్టి వార్తలనుగాని పత్రికలలో ప్రచురింప వీలేదు. తుదకు స్పెయినులోని విదేశీయ పత్రికా విలేఖరులు కూడా యీ నిర్బంధాలకు లోబడియుండక తప్పదు. ఫ్రెంచి పత్రికలు కూడా స్పెయినులోకి వెళ్లటానికి వీల్లేదు. పత్రికలు యింతే నిర్బంధాలకు లోనగుచుండేవరకు నియంతృత్వ ప్రభుత్వపు నిరంకుశ ధోరణి మారదని విజ్ఞులు తలుస్తున్నారు. (రాయిటరు)

సోవియెట్ రష్యాకు పర్షియా ఆక్షేపణ

పర్షియన్ సేనల కదలికకు స్వేచ్ఛలేకపోతున్నదట

టెహరాన్, సెప్టెంబరు 2: ఒకవున్నత పర్షియన్ ప్రభుత్వోద్యోగి పర్షియా ప్రభుత్వం సోవియెట్ రాయబారికి ఆక్షేపణను అందజేసినట్లు తెలియజేస్తున్నాడు. తన దేశంలో తనసేనను యథేచ్ఛగా నడుపుకోడానికి పర్షియాకు అధికారం వుండాలన్నదే ఈ ఆక్షేపణలోని సారాంశం. ఉత్తర పర్షియాలో తీవ్రమైన అశాంత పరిస్థితి ఏర్పడింది కాబట్టి, ఇట్టి అధికారం పర్షియాకు వుండడం అవసరమని పర్షియా ప్రభుత్వం వాదిస్తున్నది. పర్షియన్ అధికారులు అశాంతి ఏర్పడిన ప్రాంతానికి టెహరాన్‌నుంచి 200 మంది భటులను పంపగా సోవియెట్ సేనలు వారిని మధ్యలో ఆటకాయించినవని పర్షియా అధిక్షేపణలో తెలిపింది.

ఆల్లరులు మహాందారన్‌కూ, కాస్పియన్ సముద్రానికి మధ్యగా జరిగినవి. అతివాదులైన ట్యూడీ పక్షంవారులు ఒక కర్షకుని హత్యచేశారనీ, అంతట కర్షకులు ట్యూడీ పక్షంవారిపై ఎదురుతిరిగారనీ కూడా వివరాలు తెలియజేశారు. టెహరాన్‌కూ, రష్యనులు ఆక్రమించిన ఉత్తర పర్షియా భాగానికీ మధ్య టెలిగ్రాఫ్ సంబంధాలు తెగిపోయినవట. ట్యూడీ పక్షంవారు ప్రజలను నిష్కారణంగా రెచ్చగొడుతున్నారనీ, సోవియెట్ ఆక్రమిత ప్రాంతానికి పర్షియన్ సేన జెళ్లాలంటే రష్యనుల ఉత్తర్వు అవసరమవుతున్నదనీ పర్షియా ప్రభుత్వానికి ఇందువల్ల చిక్కు ఏర్పడుతున్నదనీ తెలియజేయడమైనది.

ఉత్తర పరిష్యాలో తిరుగుబాటు ఆగస్టు 21 వ సంభవించింది.

జపాను దురాక్రమణ మంతమయింది

ఆక్రమిత దేశాలలో బ్రిటిషు వైఖరి

అట్లీ ప్రకటన

లండన్, సెప్టెంబరు 3: బ్రిటిషు ప్రజలకు కిందటి రాత్రి బ్రిటిషు ప్రధానమంత్రి క్లెమెంటు అట్లీ ఈ విధముగా బ్రాడ్‌కాస్టు ద్వారా ప్రసంగించినారు.

"బహుకాలమునుంచి ఉన్న జపాను సామ్రాజ్య విధానము జపాను మిలటరివారి దురాక్రమణ అంతము అయిపోయింది. బ్రిటిషు కామన్‌వెల్తులో మనమున్నూ మన సామ్రాజ్యములో ఉన్న అందరున్నూ మన శత్రువు కూలిపోయినందుకు మహదానందము అనుభవిస్తున్నాము. మనతోటి పౌరులు వారి జయిళ్లనుంచి విడుదలై రాగలరు. వారు ఎంతోకాలమునుంచి జపాను జయిళ్లలో ఉన్నారు.

ఇందుకు-ఈ విజయప్రాప్తికి మనము డొమినియన్ దేశాలవారికిన్నీ వలస రాజ్యాలవారికిన్నీ ఇండియా కున్నూ యునైటెడ్ స్టేట్సువారికిన్నీ మన ప్రజలకున్నూ రుణపడి ఉన్నాము.

మంచూరియాలో జపానువారు ప్రవేశించడముతో విరోధాలు ప్రబలములైపోయి రెండో ప్రపంచసంగ్రామానికి దారితీసినవి. ఆ విధముగా జపానువారు ప్రవర్తించినప్పుడు నానాజాతిసమితివారు చర్యతీసుకోనందువల్ల నానాజాతిసమితి వారి అధికారము భ్రష్టమైపోయింది.

ఇప్పుడు మనబాధ్యతలను గుర్తించకపోయేట్లయితేనూ మనము యింతకాలమూ అనుభవించిన కష్టాలను గుర్తించకపోయేట్లయితేనూ మనము సంతోషించి ప్రయోజనములేదు.

బర్మాలో మనము భద్రతను నెలకొల్పవలెను. బ్రిటిషు కామన్‌వెల్తుకు సంబంధించిన దూరప్రాచ్య ప్రదేశాలను జపానువారు ఆక్రమించుకొన్నారు. ఆప్రాంతాలలో శాంతి భద్రతలను నెలకొల్పడానికి అవసరమైతే మన మిలటరీబలాన్ని ఉపయోగించవలసి ఉంటుంది. జపానువారి ఆక్రమణలోకి పోయిన మన ప్రదేశాలలోనూ మన మిత్రరాజ్యాలవారి ప్రదేశాలలోను కొంతకాలమువరకున్నూ మన మిలటరీ బలాన్ని ఉంచవలసి ఉంటుంది.

ఆరుసంవత్సరాలు మానవ సంహారము జరిగింది. సమస్తమూ ధ్వంసము అయిపోయింది. ఇదంతా ఒక్కసారి వెనకటితిరిగి చూస్తే మనము ఒక నూత్న జగత్తును సమస్తజాతులవారున్నూ సుఖముగా ఉండే నూత్నజగత్తును తయారుచేయవలసి ఉంది.

బ్రిటిషు కామన్‌వెల్తువారినిబాధిస్తున్న సమస్యలనుగురించి మాట్లాడుతూ ఈవిధముగా చెప్పినారు.

"నూతనశకము ఆరంభము అయింది. యూరపులో స్థితిగతులు తారుమారుగా ఉన్నవి. జర్మనీలో బ్రిటిషు ప్రాంతానికి బ్రిటిషు పటాలాలు కావలసిఉన్నవి.వచ్చే శీతాకాలము చాలా కష్టకాలము. ఏమంటే జర్మని ఆక్రమణ అప్పుడు సుసాధ్యముకాదు. ప్రజల అంగీకారముతో ఎక్కడికక్కడ రాజ్యస్థాపనముచేయడమే మన ప్రధానాశయము. అది చాల కష్టమయినపని, ఎవరూ మెచ్చరు.కాని చేయవలెను.

సైనికోద్వాసన విషయములో సౌన్యమయినంతత్వరలో లేబరు మంత్రి ఒక ప్రకటనముచేస్తాడు. కొయలిషన్ ప్రభుత్వములో బెవిన్ ఒక పథకాన్ని ప్రతిపాదించినాడు. అది చాలా న్యాయము అయింది. మందు ప్రకటించబోయేప్రణాళిక ఆస్థిరాంతాలకు విరుద్ధముగాఉండును.

ఒకమాసమురోజుల కిందటికన్నా యిప్పుడు లక్షంపు మంది స్త్రీలూ పురుషులూ సేనలలో నుంచి విడుదలయి వస్తూఉన్నారు. ఇక ఈ సంవత్సరము గడిచేవరికి దామాషాను మిలిటరీలోనుంచి వారానికి నలభై అయిదువేలమంది విడుదలయి వస్తూఉంటారు. వీరందరకున్నూ సమస్త సదుపాయాలున్నూ చేయదలచినాము."

మైలాపూరు హత్యకేసు

3 గురు ముద్దాయిలకు ఉరిశిక్ష

మదరాసు, సెప్టెంబరు 4: మైలాపూరులో పాలనిక్రేలను లోను, కబాలి అను వారల హత్యకేసునందు హైకోర్టు క్రిమినలు సెషన్సులో 3 గురికి ఉరిశిక్ష విధించుచు న్యా॥ కుప్పస్వామిగారు నిన్న సాయంకాలం తీర్పుచెప్పిరి.

ముద్దాయిలు దాసు, ధర్మన్న, జయా ఉరఫ్ జయరామను, బాబునట్టన్, ఆర్కుగం, నటరాజను, పిట్టలు అను వారలు 1945 మార్చి 22 వ అక్రమ సంఘంగా నేర్పడి, లోను అనువానితో విరోధమునంబట్టి అస్వామదలవీధిలో వారింటికి పోయి అతన్ని వాని సోదరుడు కబాలిని చంపిరని నేరం.

దాసు, ధర్మన్న, జయ ముగ్గురు నేరస్థులని మిగిలినవారు నిర్దోషులని జూరీ అభిప్రాయం తెలుపగ వారి ముగ్గురికి న్యాయమూర్తి ఉరిశిక్ష విధించెను.

చేపగల అనధికార నామినేషన్లు

ఎగ్జిక్యూటివ్ కవున్సిల్‌లో సేనలో పనిచేసినవారు

ఢిల్లి అధికారవర్గపు ఊహలు

(ఆంధ్రపత్రిక విలేఖరి)

న్యూఢిల్లి, సెప్టెంబరు 4: హిందూదేశ సమస్య పరిష్కారము కాకపోయేట్లయితే వైస్రాయ్ ఎగ్జిక్యూటివ్ కవున్సిల్ సైన్యంలో పనిచేసి వచ్చినవారినీ తాత్కాలికపు ఏర్పాటుకింద నియమించవచ్చును. ఇందుకు ఢిల్లిలో ఎవరూ ఆశ్చర్యపడరు.

జనవరి మాసములోపల కేంద్రశాసనసభ తిరిగి ఏర్పడక పోయినట్లయితే అనధికార సభ్యులను నామినేటు చేసేవిషయములో మార్పులు వస్తవని తెలుస్తూఉంది. ఇంతవరకున్నూ నామినేషనులు తిన్నగా జరగలేదు. పయిగా యీమధ్య పొడుగా జరిగినవేమో కూడానూ. అందువల్ల ఎన్నికల హక్కులేని కమ్యూనిటీలలో అనధికారులనే నామినేటుచేస్తారు. ఈవిధముగా చేసేట్లయితే కమ్యూనల్ సమస్య పరిష్కారము అవుతుందనిన్నీ అధికారవర్గమువారి అభిప్రాయము. లేబరు తరఫున చాలామంది ప్రతినిధులు ఈ పద్ధతిలో కేంద్ర శాసనసభకు వచ్చితీరుతారు. ఇప్పటివరకున్నూ అరడజన్ మంది పెద్దపెట్టుబడిదారులకున్నూ లేబరు వర్గముకుగానూ ఒక లేబరు ప్రతినిధి మాత్రమే కేంద్ర శాసనసభలో ఉన్నాడు. ఇదేవిధముగా షెడ్యూల్డు తరగతులకు సంబంధించినటువంటివన్నీ క్రిస్టియన్ సంఘానికి సంబంధించినటువంటివన్నీ సభ్యుల నామినేషనులున్నూ పెరుగుతవి. స్త్రీలకు కూడా ఒక స్థానముకన్నా యెక్కువ స్థానాలు ఇస్తారు. ఇండియన్ సోల్జర్ల తరఫున ఒకటికన్నా యెక్కువ స్థానాలున్నూ ఉంటవి. ఈ సభ్యులందరూ గుడ్డి యెద్దు చేలో పడ్డట్టుగా పార్టీ ఓట్ల వల్ల శాసనసభకు వచ్చే సభ్యులమాదిరిగా కాకుండా మంచి చేవగలవాండ్లను నామినేటుచేయవలెనని అధికారవర్గమువారి అభిప్రాయముగా తెలుస్తూ ఉంది.

డా॥ అంబేద్కర్ దళాల్

రాజీనామాలు ఇవ్వరు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 4: అంబేద్కరు వైస్రాయి ఎగ్జిక్యూటివు కవున్సిలు సభ్యత్వానికి రాజీనామా ఇవ్వడని రూఢిగా తెలుస్తూ ఉంది. ఆయన రాజీనామా ఇస్తాడనే మాట పొరపాటు.

1919 వ సంవత్సరపు ఇండియా శాసనము ప్రకారము షెడ్యూల్డు తరగతులవారికి కేంద్ర శాసనసభలో ప్రాతినిధ్యము లేదు. అందువల్ల ఎన్నికలలో గెలిచి వచ్చిన షెడ్యూల్డు తరగతులకు సంబంధించిన సభ్యుడు కేంద్ర శాసనసభలో లేడు. 1921 సంవత్సరములో కేంద్ర శాసనసభ ఏర్పడ్డప్పుడు షెడ్యూల్డు తరగతుల ప్రతినిధిని ఒకరిని నామినేటు సభ్యుణ్ణిగా చేసినారు. కిందటి రెండు సంవత్సరాలలోనూ డాక్టరు అంబేద్కరుతో సహా షెడ్యూల్డు తరగతులకు సంబంధించిన సభ్యులు ముగ్గురు ఉన్నారు. అంతేకాదు. ఎగ్జిక్యూటివ్ కవున్సిల్ సభ్యులు ఎన్నికలనుబట్టి సభ్యులయినవారు కారు. రాజప్రతినిధి వారిని నామినేటు చేసినాడు. ఎవరెవరు రాజీనామాలు ఇచ్చినా సర్ అర్దేశిర్ దలాల్‌నున్నూ డా॥ అంబేద్కరున్నూ రాజీనామాలు యివ్వరు, అనిన్నీ ఎగ్జిక్యూటివ్ కవున్సిలులో ఏవిధమయిన మార్పులు వచ్చినప్పటికిన్నీ వీరుభయులున్నూ రాజప్రతినిధి ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యులుగా ఉంచుతారనిన్నీ రూఢిగా తెలుస్తూఉంది.

రాష్ట్ర ఆహారపరిస్థితి

మదరాసు, సెప్టెంబరు 4: దక్షిణరాష్ట్ర ఆహారధాన్యాలు 15.18 తో అంతమయ్యే పక్షంలోని పరిస్థితులగూర్చి ప్రభుత్వం వారు యిట్లు ప్రకటించిరి. వానలు కొన్ని విశాఖ, గోదావరి, మలబారు కన్నడజిల్లాలందు తక్కువగను యితరజిల్లాలందు ఎక్కువగను పడినవి. పెన్నారువడికి కొద్దిరోజులు వరదలు వచ్చెనుగనుక కాలాంతపు వర్షాలు లేక 10,000 ఎకరాల చుట్టున పంటసాగు తగ్గెను. ఊనుపులు అన్ని జిల్లాలలో జరుగుచున్నవి. మలబారులో కోతలు కొంచెం ఆలస్యమగును.

గిరాకీకి తగిన ఆహారధాన్యాలు కలవు. ద. కనరాకు ఎక్కువ సరకు పంపబడెను. మలబారులో సరకుతగ్గినందున ఎక్కువ చేయబడుచున్నది. ద. ఆర్కాడులోతప్ప కొన్నబు చోట్ల కాయధాన్యాలు తక్కువ చోట్ల తృప్తిగనున్నవి.

బల్లారి, చెంగల్పటు ఉభయగోదావరి, చిత్తూరు, గుంటూరు, విశాఖ, టిన్నవెల్లి లందు గోధుమలు తక్కువగనున్నవి.

అనంతపూర్, కృ. గోదావరి.కర్నూలు, గుంటూరులందు కర్రల కరువు నుంది కాని సరకు తెప్పించబడుచున్నది. మదరాసులో కట్టెలుసప్లయి బాగుగానుంది. ఎక్కువమాత్రం పెరిగింది. కోబాలాలందున వృద్ధిచేయుచున్నట్లు జరుగుచున్నవి.

చైనాలో మార్పులు

(1 వ పేజీ తరువాయి)

సైనికులకు కొంతభూమిని పంచిపెట్టడము, సర్వరాజకీయపక్షాలకు సమాన, స్వాతంత్ర్యము, అందరికూ వాక్‌స్వాతంత్ర్యము, పత్రికలకు ప్రకటనా స్వాతంత్ర్యము ఉండేట్లు శాసనముల నమలుజరపడమూ, ఈ కార్యాలన్నింటినీ ఒక నిర్ణీతసమయంలో నెరవేరుస్తానని దేశానికి చాంగ్‌కైషేక్ వాగ్దానమిచ్చాడు.

"మన ప్రధానలక్ష్యమొక నవ్య చైనాను సృష్టించుటయే" నని జనరలిస్సిమో ఉద్ఘాటించాడు.

కాని జనరల్ మావోత్సేటుంగ్ తన 900,000 సైనికులను కేంద్రప్రభుత్వమున కప్పగించుటకు ఇంతవరకు అంగీకరించలేదని అనుకొంటున్నారు.

చుంగ్‌కింగ్, సెప్టెంబరు 3: చైనాలో ఒక సంకీర్ణ కేంద్రప్రభుత్వము స్థాపించడానికీ, సేనలనీ ఎసెంబ్లీనీ ఒక ఏడాదిపాటు వాయిదా వేయడానికిన్నీ అన్ని పక్షాలు కలిసి పరస్పర అంగీకరించుకొన్నట్లు తెలుస్తోందని రాయిటర్ ప్రత్యేక విలేఖరి డూన్ కాంప్ బెల్ వ్రాస్తున్నాడు.

చాంగ్‌కైషేక్, కమ్యూనిస్టు నాయకుడైన మావోత్సేటుంగ్ ఇద్దరును పరిస్థితుల నెదుర్కొని ఒక సమాధానానికి రావటానికి హృదయ పూర్వకంగా ప్రయత్నిస్తున్నారు. కాని ఒక శాశ్వత పరిష్కారం జరుగవలె నంటే ఉభయ పక్షాల వారూ కూడా చాలా దిగిరావలసి ఉంటుంది.

వి. జే. (జపాను ఓటమిదినము) రోజున జనరలిస్సిమో చాంగ్‌కైషేక్ చేసిన ఉపన్యాసంలోని కొన్ని అంశాలివి:

"దేశంలోని వివిధపక్ష సేనలను ప్రభుత్వము యొక్క మిలిటరీ ఆజ్ఞలకు లోబడినట్లయితే, ఎవరి యెడ వివక్షత లేకుండా సమానాదరంతో ప్రవర్తిస్తామని ప్రభుత్వపక్షాన సేను వాగ్దానమిస్తున్నాను. దేశములో ఏ పక్షానికి విడిగా ఒక సేన ఉండటానికి వీలు లేదు. సేనలను పూర్తిగా జాతి వశమొనర్చుటకై, 20 ఏళ్లుగా ఉన్న ప్రభుత్వ శాఖ నేడు రద్దు చేయబడినది. రాజకీయ అధికారంలో దైవ్యత్వం కాని మిలిటరీ నాయకత్వంలో దైవ్యవిధ్యం కాని ఉంటే దేశం వినాశమగునని ప్రజలు గుర్తించవలెను.

"మనము ప్రజాస్వామ్యమును కాంక్షించినచో, ప్రజా హక్కులను సురక్షితమొనర్చెడి చట్టమును నిర్మించు కొన వలయును.

రాజకీయ నైపుణ్యాలలో సేనలను నియోగించుట, ప్రభుత్వాజ్ఞలను ధిక్కరించి భూమి నాక్రమించు కొనుట మొదలైన నీచ పద్ధతులను దేశము సహించి ఊరుకొనరాదు."

దేశంనుండి నిరుద్యోగితను బహిష్కరించవలెనని మార్షల్ అన్నాడు; భూమి శిస్తును 25 పాళ్లుతగ్గింపుచేసే ఉద్దేశ్యంతో కొన్నిప్లానులు వేయబడుతున్నవని కూడా చాంగ్‌కేషేక్ ప్రకటించాడు.

(ఏ. పి. ఏ)

చుంకింగ్, సెప్టెంబరు 3: దేశానికి వి. జే సందేశమిస్తూ జనరలిస్సిమో చాంగ్‌కైషేక్ ఇలా అన్నాడు."

యుద్ధము ముగిసినది. ఇక చట్టరీత్యా ప్రజాస్వామ్యమును స్థాపించు

R.C
యింగువ

విరేచన బద్ధకం

ఉపేక్ష చేయువద్దు
అట్లా చేస్తే

1. ఆలసట
2. జీవశక్తి సన్నగిలుట
3. ముఖముమీద మురతలు
4. చర్మముమీద పొక్కులు
5. నోటి దుర్వాసన
6. తలనొప్పి
7. తలదిమ్ము
8. కనుపునొప్పి
9. శరీరతత్వము బలహీనమొందుట
10. ఇంకా యితర జబ్బులకు కారణమగును

విరేచనబద్ధకమును పోగొట్టి దానివల్ల కలుగు యితర జబ్బులను నివారించుటకు మీరు ఆధారపడవలసినది

కాస్టఫీన్ మాత్రమే

అని తీపిగానుండు చాకోలేట్ విరేచనకారి బిళ్లలు

CASTOPHENE

C. 3

ఉచితము!

1945–46 క్యాలండర్

మరియు 1945 ఇండియన్ పెన్ మాచర్, స్టాండర్డు న్యూగ్లోబు ఆకరణములు నచిత్రమైన క్యాట లాగునహా ఉచితము. 4 పాన్సీగాజులు. బొంబాయి ఫ్యాషన్ రెండు ఉంగరములు. ఒక జత చెవుల పోగులు. ఒక లాకెట్టు, యీ కన్నెషన్ తీసివేయక ముందే వ్రాసికొనువారికి వంపబడును.

KHARKHANA NAYA SONA,
Anarkali (A. M.) LAHORE.
4 (2-57)

ఉబ్బసపు మందు!

లక్షణచూలి (చిత్రకోటలో కొండమూలిక) పుల్ల సమను కార్యరూపం పోగొట్టును. రేచకజబ్బుకు ఒక మోతాదును దీర్ఘవ్యాధికి. 2, 3 మోతాదులున్న డబ్బ పంపును. దీనిని 21-9-45 పార్టీలనారుపిలికొనవలెను. కాలులు యింగ్లీషులో వ్రాయుడు.

SEBAK SREE JANAKI SEWASHRAM,
P.O. Chitrakot, U.P.

ఆర్టు పిక్చర్ ఆల్బములు

మంచి ఆకర్షణీయమైన పోజులలో సుందరీ మణులను తీసిన దక్కని నరిక్రాత్త ఫోటోలు. ఒక్కొక్కటిలో 12 ఫోటోలు కలవు. పోస్టేజి 8 అణాలు అదికము.

1. ప్రపంచ సుందరీమణులు రు. 3/-
2. భారత సుందరీమణులు రు. 3/-
2. అల్బమం పూర్తిసెట్టు యిపుడు 5–8 మాత్రమే. పోస్టేజి వుచితము. 6(2-102)

GERG BOOK DEPOT,
Anarkali (A. P.) Lahore.

జ్యోతి కర్పూరం
పూజకు ఆరతికు శ్రేష్ఠమైనది
JOTHI CAMPHOR & Co.
NO. BALEPET BANGALORE CITY



టెండరులు

ఈ మునిసిపాలిటీకి తాజాలసిన కైట్లబండ్లు, హైలబండ్లు (Nigh, Soil Carts) తేదీ 9–10–45 తేదీ సాయంత్రము 4 గంటలవరకు తీసికొనబడును. తక్కిన పూర్తి వివరములకు దరఖాస్తుతో ఒకరూపాయి చెల్లించి శ్రీ కమీషనరువారి వలన పొందవలయును.

కమీషనరు,
మునిసిపల్ ఆఫీసు, అనకాపల్లి, 30–8–45.

తెనాలి మునిసిపాలిటీ

తెనాలి మునిసిపలు కన్సర్వెన్సి పనులకు 1946-వ సం॥ మార్చి 31-వ తేదీవరకు 12,000 పౌనులు లోపుగా తవుడు (Rice bran) 9000 పౌనులకు లోపుగా నువ్వులచెక్క (తెనగచెక్క) నెలలవారీగా సప్లయిచేయుటకు సీల్డు టెండర్లు 11–9–45 తేదీన సాయంత్రము 4 గంటలవరకు ఎగ్జిక్యూటివు అధారిటీ వారిచే తీసుకోబడును. వివరములు కోరు వారు యీ ఆఫీసుకు వ్రాసి తెలుసుకోవలెను.

కమీషనర్ & స్పెషల్ ఆఫీసరు,
మునిసిపలు ఆఫీసు, తెనాలి. 29–8–45.

నోటీసు

చిత్తూరు డిస్ట్రిక్టు కోర్టులో
O. P. No. 18 of 1945.

మరణించిన P. M. సుబ్రమణ్యం పిళ్లెకు రావలసిన బాకీ విషయమై

పైకనిన P. M. సుబ్రమణ్యంపిళ్లెయొక్క భార్య మునిపోలాత్మమ్మ–నువుదారు.

చిత్తూరు జిల్లా కార్వేటినగరములో 26–2–1945 తేదీన చనిపోయిన P. M. సుబ్రమణ్యంపిళ్లెకు రావలసిన బాకీని వసూలు చేయుటకు సదరు సుబ్రమణ్యంపిళ్లె భార్య మునిపోలాత్మమ్మ 10–8–1945 తేదీన యీ కోర్టులో 1925 సంవత్సరపు Indian Succession Act క్రింద తనకు వార్సు సర్టిఫికేట్టు యివ్వవలయునని మనువు దాఖలు చేసియున్నది. సదరు మనువు 18–9–45 తేదీ పగలు 11 గంటలకు వాయిదా వేయబడియున్నది. ఆక్షేపణయుండువారు తెలుపుకోవచ్చును.

పి. వెంకటసుబ్రమణ్యం నాయుడు,
M. A. B. L. మనువుదారు వకీలు.
31–8–45. చిత్తూరు.

ఘనసారచందిని

ఎరుపు, పసిమి, తెలుపుగల శగలు, మూర్ఛపుమంట, తీవ్ర కనుమవ్యాధులకు వజ్రాయుధం. అనుపానమునకు చందిని అత్తరుసహా నెల్లు రు 2-8. పోస్టేజి 0-10-0. ఏ. ఇ. ఏ. అండ్ కంపెనీ, పెరిదేపి, నెల్లూరుజిల్లా.

సమాసంజీవి

చురుకు, కొదుకు, బట్టంటు, మూత్రంపెంట రక్తము పడుట, తెలుపు, యెరుపు, పసిమి శగరోగములు హరించును. 20 మాత్రలు సీసా 1-కి రు. 2/-

యన్. వి. శాస్త్రి అండు కో,
ముప్పవరం, పెరిదేపిపోస్టు (వయా) ఒంగోలు.

వార్తాపత్రి

బెజవాడ నగర విద్యార్థి కాంగ్రెసుకు రాయి వెంకటు ఆప్పారావుగారు అధ్యక్షులుగా, పర్వతం వాసుదేవరావుగారు కార్యదర్శిగా కార్యవర్గం ఎన్నికలు జరిగినవి.

బొంబాయిలోని ఆంధ్ర యువజన సంఘంవారి అధ్వర్యాన దాదరు వనమాలి హాలులో దోమా వెంకటస్వామి నుప్పగారు అష్టావధానం చేశారు. సభకు స్వామి శర్మానందగారు అధ్యక్షత వహించారు.

జి. కోటయ్య (పేరాల చేనేత పొ. యువజన సంఘ కార్యదర్శి) గత 20 న కొండపల్లికి వెళ్లి, చేనేత విషయాలను ప్రబోధించారు.

తిరుపతి దేవస్థానం హైస్కూలు నటన సభ తిరుపున సభ పి. ఎస్. ఆర్. ఆంజనేయులుగారి అధ్యక్షతను అగస్టు 29 న జరిగింది. బసవరాజు సుబ్బారావుగారు మాట్లాడారు.

సోంపేటలో కొర్ల హరికృష్ణ చౌదరిగారి అధ్యక్షతను ఫిర్కా చేనేత పారిశ్రామిక సంఘం స్థాపన అయింది. సిందిరి రామస్వామిగారు అధ్యక్షులుగా, డి. దాసన్న పట్నాయకుగారు కార్యదర్శిగా కార్యవర్గాన్ని ఎన్నుకొన్నారు.

బెజవాడ సైంట్ ఆనీస్ స్త్రీల అస్పత్రిలో చుండూరి వెంకటరెడ్డిగారి విరాళం వలన కట్టుబడుతున్న చుండూరు నాగభూషణం–మగవారి వార్డులకు మద్రాసు ప్రభుత్వ సర్జన్ జనరలు హులబన్ గారు గిత 20 శంకుస్థాపన చేశారు.

నుంటూరు తా. పొన్నెకల్లులో గత 22 న కొమ్ముసేని బసవయ్యగారి అధ్యక్షతను సభ జరిగింది. సుర్రం లక్ష్మయ్య, దామిసేని యజ్ఞరామయ్యగార్లు కో-ఆపరేటివు ఉద్యమాన్ని గూర్చి వివరించారు.

యండూరు రాధాకృష్ణమూర్తిగారి అధ్యక్షతను తాడంకి హైస్కూలు విద్యార్థి వర్కర్ల సమావేశం ఈ గత న జరిగింది. జి. యల్. నరసింహారావుగారు మాట్లాడారు.

దివితాలూకా కోడూరులో గత 22 న వధోజన విద్యాపాఠశాల ప్రారంభం పోతబోయిన శ్రీరాములుగారి అధ్యక్షతను జరిగింది. పోతబోయిన శ్రీరాములుగారు అధ్యక్షులుగా, పాలంకి అంజయ్యగారు కార్యదర్శిగా కార్యవర్గం ఎన్నుకోబడింది.

గునపర్రు బోర్డు ఎలిమెంటరీ స్కూలు వార్షిక ఉత్సవం పట్టపు నరత్రాజుగారి అధ్యక్షతను జరిగింది.

పందలపాకలో తూ. గో. జిల్లా రాజె. పార్టీవారు గత 22 న పి. పాపారావుగారి అధ్యక్షతను సభచేశారు. గాదిరెడ్డి కృష్ణయ్య, డి. సుబ్రహ్మణ్యం, యం. వి. శాస్త్రిగార్లు మాట్లాడారు. 18 సంవత్సరాలు దాటిన ప్రతి మనిషికి వోటు హక్కు కలగజేసిన మీదటనే శాసనసభలకు ఎన్నికలు జరపాలని తీర్మానించారు.

కానుపాడు యువజనకాంగ్రెసు వర్కర్ల సమావేశం గత 25 న కడియాల నరసింహారావుగారి అధ్యక్షతను జరిగింది.

చెరుకుపల్లి ఫిర్కా సమావేశము పూడి పెద్ది సుబ్బారావుగారి అధ్యక్షతను జరిగింది. గ్రామకాంగ్రెసు సమితులను ఏర్పరచడానికి గ్రామ ప్రతినిధులను హెచ్చరించారు.

రాజోలు తా. ముత్యాలపాలెంలో గత 24 న ముత్యాల నరసింహమూర్తిగారి అధ్యక్షతను సభజరిగింది. బోడపాటి నరసింహారావు ఎస్. వి. రత్నంగార్లు తాలూకాలోని ఆహార పరిస్థితినిగూర్చి మాట్లాడారు.

పత్తేనపల్లి భారత హరికథా కాలక్షేపాలు గత 24 తో ముగిసినవి. కనకయ్య (హరిదాసు) గారిని మూర్తి సాంబయ్యగారు సత్కరించారు.

పత్తేనపల్లి విద్యార్థి కాంగ్రెసువారు ఆంధ్రకేసరి అక్కడికి వచ్చినప్పుడు రు 116 లు సమర్పించి సన్మానపత్రం ఇవ్వటానికి నిశ్చయించారు. పైకం వసూలు చేస్తున్నారు.

ముస్లింలీగు పార్లమెంటరీబోర్డునభ

న్యూఢిల్లీ, సెప్టెంబరు 2: రాబోవు జనరలు ఎన్నికలకు సంబంధించిన పలు సమస్యలను ఆలోచించుటకు ముస్లింలీగు కేంద్ర పార్లమెంటరీ బోర్డు కార్యాచరణ కమిటీ సంయుక్తసభ యీదినం యిక్కడ సమావేశమైంది. కేంద్రశాసనసభ ఎన్నికలందు లీగు టికెటుమీద పోటీచేయదలచే అభ్యర్థులు దరఖాస్తులు పంపుకోవాలని కోరబడెను. అట్టి దరఖాస్తులు ముస్లింలీగు పార్లమెంటరీబోర్డు అధ్యక్షుడగు నవాబ్ జాదా లియాకత్ అలీఖాన్ (ఢిల్లీ) గారికి సెప్టెంబరు 30 వ తేదీలోగా అందవలెను. 7 గంటలసేపు జరిగిన యీ సభ తిరిగి రెపు సమావేశమగును. అప్రె

రాష్ట్రవార్తలు

నిడుబ్రోలు

పప్పులతాడిపర్రు, యీతేరు, మట్టిగుంటు, బూదవాడ, ఉప్పులపాడు, బూదవాడ, నిడుబ్రోలు గ్రామాలలో నిర్బంధ ప్రాథమిక విద్యాబోధకు ఏర్పాట్లు జరుగుతున్నవి.

పొన్నూరు

చిల్లర బట్టల వర్తకులు మహమ్మదీయులైనవారు సమావేశమై ముస్లిం వస్త్ర వ్యాపార సంఘం స్థాపించుకున్నారు. ఇషేఖునహమ్మద్ సాహెబుగారు అధ్యక్షులుగను, మహమ్మద్ షేఖు నన్నూ సాహెబుగారు కార్యదర్శిగను ఎన్నిక అయినారు.

తుమ్మపాల

విశాఖపట్నం షుగర్స్ అండ్ రిఫైనరీ వర్కర్సు యూనియన్ సమావేశం: కె. గోవిందరావుగారి అధ్యక్షతను గత 28 న జరిగింది. కార్మికుల కష్టాలను వివరిస్తూ మానేజింగు ఏజెన్సీకు యాచాస్తు పంపటానికి నిశ్చయించారు.

పమిడిముర్రు

యార్లగడ్డ సీతారామయ్య చౌదరిగారి అధ్యక్షతను జరిగిన యువజన సభలో బొబ్బా సత్యనారాయణరావుగారు ఉపన్యసించారు. కొత్తపల్లి రాఘవయ్య చౌదరిగారు అధ్యక్షులుగా వల్లభనేని సత్యనారాయణగారు కార్యదర్శిగా కార్యవర్గాన్ని ఎన్నుకొన్నారు.

తుని

పాయకరావు పేటలో కోడిదాసు అప్పలస్వామిగారు లక్షరూపాయల విలువగల నూనెమరను స్థాపించి గత 18 న ప్రారంభోత్సవం చేయించారు. అల్పాహార విందు ఈ సందర్భంలో చేశారు.

పాయకరావుపేట తాణాలో సర్వేయర్‌గా ఉన్న గన్నంరాజు సత్యనారాయణగారు ఈ 17 న పరమపదించారు. వీరి వయస్సు 50.

మార్కాపురం

గత 13 నుంచీ 18 లోగా కలరా 16 మందికి తగిలి పదిమంది మరణించారు. ఈ చేంజిలో ఈ 18 పర్యంత వారం రిపోర్టు ప్రకారం 763 మందికి వ్యాధిసోకి, 38 మంది మరణించారు. ఈ తాలూకా యెర్రగొండపాలెం చేంజిలో కూడా 101 మందికి కలరావ్యాధి సోకింది. 50 మంది మరణించారు. కర్నూలుజిల్లా ఆరోగ్యశాఖాధికారి వ్యాధి నరికట్టడానికి ప్రయత్నాలు చేస్తున్నారు.

పెడన

ఉన్నవ కృష్ణయ్యగారి అధ్యక్షతను గత 16 న బందరు తాలూకా రైతు కాంగ్రెసు సర్వ సమావేశం జరిగింది. పొలదుసు నాగభూషణంగారుఅధ్యక్షులుగా, త్రిపురనేని మల్లికార్జునరావుగారు కార్యవర్గిగా కార్యవర్గం ఎన్నికలు జరిగినవి.

జిల్లా రైతు కాంగ్రెసు ప్రచారక దళం వారు గత 16 న ఇక్కడికి గొర్రెపాటి వెంకటసుబ్బయ్యగారు మున్నగువారితో వచ్చారు. రైతు సమస్యలను గూర్చి నిర్మాణ కార్యక్రమాన్ని గూర్చి ఉపన్యాసాలు జరిగినవి.

విశాఖపట్నం

జిల్లా మేజిస్ట్రేటు తనకు గల అధికారాన్ని బట్టి జిల్లా మాంసం ధరలను నిర్ణయిస్తూ ఇందుకు భిన్నంగా వ్యాపారం చేసేవారికి విధించే శిక్షలను వివరిస్తూ ఉత్తర్వు ఒకటి జారీచేశారు.

డా॥ అలహసింగరిగారి అధ్యక్షతన 26 సాయంత్రం ఫోర్టువార్డులో వార్డురేటు చేయర్ల సమావేశం జరిగినది. మంచినీటి కుళ్ళాయిలవద్ద కొట్లాటలు, ఊళ్ళో అశాంతుడు, మొదలైన దుస్థితిని గూర్చి బుద్ధరాజు శ్రీశైల మల్లికార్జున రావుగారు ఉపన్యసించారు. రేటుచేయర్ల సంఘ ఆవశ్యకతను గురించి అధ్యక్షుడు మాటలాడారు.

అనకాపల్లి

ఇక్కడికి రెండు మైళ్ల దూరంలో నున్న బొజ్జన్న కొండపైని బౌద్ధస్తూపాల చారిత్రక ప్రశస్తిని తెలుసుకొనగోరి జొన్నలగడ్డ సత్యనారాయణమూర్తి, గ్రంథి కన్నయ్యపంతులు, చెండపూడి పేరాజు పంతులుగార్లు వెళ్లారు. స్తూపాలలో పెద్ద దానివ్యాసం ఎనభై అడుగులు.

షాప్ ఎంప్లాయీస్ యూనియనువారు 19 సాయంత్రం గాంధీ మార్కెటులో గ్రంథి కన్నయ్యపంతులుగారి అధ్యక్షతన సభ చేశారు జొన్నలగడ్డ సత్యనారాయణమూర్తిగారు ఆంధ్రదేశచరిత్ర-ఆంధ్రవాణిజ్యము అనేవిషయమై ఉపన్యసించారు.

విద్యార్థి కాంగ్రెసువారు గాంధీ ఆశ్రమ ఛత్రవనంలో సుప్పలి రామమూర్తిగారి అధ్యక్షతను సమావేశమైనారు. నుంచా సూర్యనారాయణమూర్తిగారు అధ్యక్షుడుగను, గ్రంథి రంగారావుగారు ప్రధాన కార్యదర్శిగను కార్యసంఘం ఎన్నికలు జరిగినవి.

నూజివీడు

తాలూకా రైతుసంఘ సర్వసమావేశం గత 27 న పోట్ల సీతారామయ్యగారి అధ్యక్షతను సమావేశమైనపుడు కడియాల గోపాలరావుగారు ఉపన్యసించారు.

చోడవరం

పీరవల్లి తా. చేనేత మహాసభ వి. ఆర్. సుప్పగారి అధ్యక్షతను జరిగింది. ప్రగడ కోటయ్యగారు సభను ప్రారంభించారు. అక్కలకోటయ్య, రాపర్తి జగన్నాథరావుగార్లు ఉపన్యసించారు.

కైకలూరు

అట్లూరి పూర్ణాచలపతిరావుగారి అధ్యక్షతను తాలూకా కమ్యూనిస్టుపార్టీ సర్వసమావేశం జరిగింది. రాత్రి సభలో యార్లగడ్డ బసవయ్యగారు ఉపన్యసించారు.

మదనపల్లి

అధికలాభాల నేరానికిగాను మదనపల్లి కార్నర్ షాప్ యజమానులపై పోలీసువారు పెట్టిన కేసును సబ్ జాయింటు మేజిస్ట్రేట్ విచారించి కేసు కొట్టివేశారు.

అనంతపురం

ఆంధ్రరాష్ట్ర విద్యార్థికాంగ్రెసు అధ్యక్షులు శ్రీ కృష్ణారెడ్డిగారి అధ్యక్షతను విద్యార్థులసభ జరిగింది. శ్రీ రవీంద్రవర్మగారు విద్యార్థికాంగ్రెస్ కార్యక్రమాన్ని గూర్చి ఉపన్యసించారు. డి. నూర్యనారాయణరావుగారి అభినందనాలతో సభ ముగిసింది.

హిందూపురం

శ్రీ వంగల రామస్వామి బి.ఏ., బిఇడి. (హైస్కూలులో 10 సం.లు పనిచేశారు) యిక్కడినుంచి వెళుతున్న సందర్భంలో పాఠశాల విద్యార్థులు రాజారావుగారి అధ్యక్షతను వారిని సన్మానించారు.

ధర్మవరం

గత 15 నుంచీ నిర్బంధ ప్రాథమిక విద్యాభ్యాసం మొదలైనది. దాదాపు 25 మంది ఉపాధ్యాయులు పాఠాలు చెబుతున్నారు. వీరు ఇళ్లకొరకు కష్టపడుతున్నారు.

తెనాలి

ముస్లింలీగువారు జనాబ్ ఎం. ఏ. సలాంగారి గౌరవార్థం అల్పవిందుచేశారు. జనాబ్ అబ్దుల్ రసూల్‌గారి అధ్యక్షతను జరిగిన సభలో ఎస్. మహబూబ్‌గారూ, సలాంసాహెబ్‌గారూ ఉపన్యసించారు.

శ్రీకాకుళం

నరసన్నపేటతాలూకా చేనేత పారిశ్రామికులసభ పొట్నూరి స్వామిబాబుగారి అధ్యక్షతను ఆగస్టు 24 న జరిగింది. ప్రగడ బాలనాగమగారు జండా నెగరేశారు. కాశిన బసవరాజుగారు స్వాగతం చెప్పారు. అధ్యక్షులు భారత చేనేతపరిశ్రమనుగూర్చి ముచ్చటించారు.

పాలకొండతాలూకా చేనేత పారిశ్రామికులసభ డాక్టరు బి. రఘురామయ్యగారి అధ్యక్షతను జరిగింది. ప్రగడ కోటయ్యగారు ప్రారంభోత్సవం చేశారు. ప్రగడ బాలనాగ, అక్కల కోటయ్య, ఆర్. భావనారుషి, రాపర్తి జగన్నాథరావు, కాశిన బసవరాజుగార్లు మాట్లాడారు. రాష్ట్రసంఘానికి రు 75 లు ఇవ్వబడింది.

గిద్దలూరు

పిపతల రంగారెడ్డి, ఈదుల బలరామరెడ్డి, ఎం. నరసింహులుగారలు ఈ 20 నుంచీ వారంరోజులు కొమరవోలు ఫిర్కాలో సంచారం చేశారు. నరవ, పొదలకుంటపల్లి, రాజుపాలెం, ఇకుమకల్లు, కొమరవోలు మొదలయిన గ్రామాల్లో కాంగ్రెసు ప్రచారం చేశారు. నిర్మాణ కార్యక్రమ నిధికి వసూలుచేశారు. ఫిర్కాలోని ప్రముఖులతో స్థానికసమస్యలను చర్చించారు. కొమరవోలు ప్రజలు వీరికి ఒక నివేదికను సమర్పించారు. రెండు సంవత్సరాలనుంచీ ఎన్నిసార్లు విన్నవించినా ఈ గ్రామంలో పంచాయితీ బోర్డు ఏర్పాటుకాలేదు. ప్రభుత్వం బోర్డును వెంటనే స్థాపించాలి, అని కోరారు. ఇందుకొక కమిటీని ఏర్పాటుచేశారు. రూరల్ డిస్పెన్సరీ సక్రమంగా పనిచేయడంలేదు. గ్రామప్రజల నమ్మకం కోల్పోయిన డాక్టరు మరో గ్రామంలో ఉండాలి సాస్తున్నది. ఈ విషయం విచారించి డాక్టరును వెంటనే బదిలీ చేయించాలని కూడా నివేదికలో కోరారు.

నటుకుల రామకోటిశ్రేష్ఠిగారు అధ్యక్షులుగానూ, కొంగల వీటి చామిరెడ్డిరంగారెడ్డిగారు ఉపాధ్యక్షులుగానూ పంచాయతీకోర్టుకు ఎన్నిక అయినారు. పిపతల నరసిరెడ్డి కప్పెట సుబ్బారెడ్డిగార్లు అనముల వీడు పంచాయతీబోర్డుకు అధ్యక్ష ఉపాధ్యక్షులుగా ఎన్నిక అయినారు.

చాచల్ల గజ్జలకొండ బుడ్డాయపాలెం, మన్నేరు, సుంచూరు, కోయిలకుంట్ల, శివకెళ్ల, జేతంచర్ల గ్రామాలలో గత 20 నుంచీ నిర్బంధప్రాథమిక విద్యాభ్యాసం మొదలైనది.

use KESHA-MITRA HAIR-OIL (VEGETABLE)
A LITTLE'S ORIENTAL BALM PRODUCT

అందమయిన నిగనిగలాడు వెంట్రుకలు కావలెనంటే

కేశమిత్ర

తలనూనె వాడుడు
చుండు, బట్టతల పోగొట్టును.

తెమిస్టులందరివద్దను, స్టోరులలోను దొరకును. లేదా దిగువ అడ్రసునుండి తెప్పించుకొనవచ్చును.

లిటిల్సు ఓరియంటల్ బాం అండ్ ఫార్మస్యూటికల్సు, లిమిటెడ్,
11-12, ఫస్టులైన్ బీచి, మదరాసు.

ఆర్యన్ పేపర్ మిల్సు లిమిటెడ్.

హెడ్డాఫీసు: 12, చౌరింగీస్క్వేర్, కలకత్తా.

మిల్సు, ప్లాంటేషనులు: మహుడ (బి. ఎన్. ఆర్.)

* ఇంగ్లండు నుండి ఆధునికమైన మెషినరీ ప్లాంటులకు అవసరమైన ఆడ్వాన్సులు యిచ్చివరకే చేయబడినవి.
* పేపర్ పల్పు పదార్థముల ప్లాంటేషను కంపెనీ స్వంత స్థలములో యిచ్చివరకే ప్రారంభింపబడినది.
* ఆర్డినరీ షేరు హోల్డర్లకు ప్రిఫరెన్సు షేరుహోల్డర్లకు వరుసగా కనీసము 5% & 6% టాక్సు ఫ్రీ డివిడెండు పంచిపెట్టువరకు మేనేజింగు యేజంట్లు రిమ్యూనరేషను తీసికొనరు.

షేర్లు యింకను సరికి సరిదొరకును

షేర్లధనము చెల్లించవలసిన పద్ధతి

ఆర్డినరీ షేర్లు – షేరు 1 కి రు 10/- లు.
రు 1/- దరఖాస్తుతో, రు 1/- అలాటుమెంటు చేసిన ఒక నెలలోగా, మిగతా సొమ్ము నాలుగు సమాన వాయిదాలలో చెల్లించవలెను.

ప్రిఫరెన్సు షేర్లు షేరు 1 కి రు 100/-లు (టాక్సు ఫ్రీ క్యుములేటివు)
రు 10/- లు దరఖాస్తుతో, మిగతా సొమ్ము అలాటుమెంటు చేసిన యేడురోజులలోగా చెల్లించవలెను.

షేర్ల ప్రతి దరఖాస్తుకు రు 1/- ప్రవేశరుసుము చెల్లించవలెను.

ప్రాతినిధ్యములేని తావులలో షేర్ల అమ్మకమునకు యేజంట్లు కావలెను.

దిగువ మరతులకు లోబడి యీ మూలధనమునకు గవర్నమెంటువారి అంగీకారము పొందకపైనది:—సదరు గవర్నమెంటువారి అభిప్రాయములో, యిక ముందెప్పుడో అనిశ్చితమైన తేదీవరకు సక్రమముగా ఖర్చుపెట్టుటకు సాధ్యపడనంత మూలధనము నిర్ణీతమైన శెక్యూరిటీలలో పెట్టుబడిపెట్టియుంచవలెను. అట్టి శెక్యూరిటీ పత్రముల తాలూకు తీర్మాన మొత్తములను చెల్లించవలసినదని కోరినప్పుడు, అందుకు తరుణమువచ్చినదని (ఏదైన భారత సంస్థానమునకు సంబంధించిన దైనచో క్రాక్ రిప్రజెంటేటివుతో సంప్రదించినపిమ్మట) కేంద్ర ప్రభుత్వమువారికి తృప్తికరముగా తోచినచోటప్ప, అట్టి మొత్తములను తీర్మానముచేసే కాలమునాటికి అమలులోవుండే తత్సంబంధమైన కంట్రోలు అధికారశాసనములకు లేదా నిర్బంధములకు అనుగుణమైన ప్రయోజనములనిమిత్తమై వినియోగింపబడునని తోచినచోటప్ప, సదరు శెక్యూరిటీ పత్రముల తీర్మాన మొత్తములు విడుదలచేయబడవు. ఈ అంగీకారమొసగుటలో యేస్క్రీములు యొక్క ఆర్థిక సౌష్టవమునకుగాని, వాటిని గురించి చేసిన యే స్టేటుమెంటులయొక్కయు, చెల్లించిన యే అభిప్రాయముల యొక్కయు యథార్థతకుగాని యిండియా గవర్నమెంటువారు యెట్టి బాధ్యతయు వహించుటలేదని స్పష్టముగా తెలిసికొనవలసియున్నది.

మదరాసు అండ్ సదరన్ మరాటా రైల్వే.

ఎం. అండ్ ఎస్. ఎం. రైల్వే తాలూకు బిట్రగుంట రన్నింగు షెడ్డువద్ద బొగ్గుపని నిర్వహించుటకు టెండర్లు కావలెను.

సంవత్సరములో నిర్వహింపవలసిన బొగ్గు మొత్తము సుమారు 5వ,000 టన్నులు.

	షెడ్డు.	ఆఫీసరు	కంట్రాక్టు కాలపరిమితి
కంటైన్లు	బిట్రగుంట స్టీం పంపు 128/7 పైలువద్ద.	డిస్ట్రిక్టు ట్రాన్సపోర్టేషన్ సూపరింటెండెంటు (పవర్) ఎం. & ఎస్. ఎం. రైల్వే. బెజవాడ.	1-10-1945 మొదలు 31-3-1946 వరకు.

లోగడ అనుభవము అవసరము. పెట్టు 1-కి రు 8/-ల వంతున చెల్లించి ఫారములు, పైన తెలిపిన ఆఫీసరుగారినుండి తెప్పించుకొనవచ్చును. ఈ సొమ్ము తిరిగి వాపసు చేయబడదు. టెండర్లు 1945-వ సం॥ సెప్టెంబరు 22-వ తేదీ పగలు 12 గంటలకు మించకుండా దాఖలుచేసికొనవలెను.

మదరాసు.
27 ఆగస్టు 1945.

ఇ. యల్. రాబర్సు,
చీఫ్ ఆపరేటింగు సూపరింటెండెంటు.



ప్రకటన

చినరంజాంలో మా ఆంధ్ర దిన, సచిత్ర వార, భారతి పత్రికలను వారి స్వంత బాధ్యతపై అమ్ముటకు శ్రీ పి. రామారావుగారిని మా న్యూస్ ఏజంటుగా 1-9-45 నుండి నియమించినాము.

గిద్దలూరులో మా ఆంధ్ర దిన, సచిత్ర వార, భారతి పత్రికలను వారి స్వంత బాధ్యతపై అమ్ముటకు శ్రీ పి. కోటేశ్వర్రావుగారిని మా న్యూస్ ఏజంటుగా 1-9-45 నుండి నియమించినాము.

తణుకులో మా ఆంధ్ర దిన, సచిత్ర వార, భారతి పత్రికలను వారి స్వంత బాధ్యతపై అమ్ముటకు శ్రీ బి. ఆర్. వెంకటావుగారిని శ్రీ డి. వి. కేపగిరి రావుగారిద్దానే మా న్యూస్ ఏజంటుగా 1-9-1945 నుండి నియమించినాము.

ఆకివీడులో మా ఆంధ్ర దిన, సచిత్ర వార, భారతి పత్రికలను వారి స్వంత బాధ్యతపై అమ్ముటకు శ్రీ వి. లక్ష్మీనారాయణగారిని శ్రీ పి. వి. సుబ్బారావుగారిద్దానే మా న్యూస్ ఏజంటుగా 1-9-45 నుండి నియమించినాము.

మేనేజరు.

నోటిఫికేషన్

మదరాసు యూనివర్సిటి

తెలుగులో శాస్త్రగ్రంథప్రచురణ ప్రోత్సాహమునకుగాను, రామానాయనింగారి ప్రయిజు మొండోమెంటు క్రింద శాసనములో మానవశరీరశాస్త్రము గురించి దేహనిర్మాణముల ప్రత్యేక వివరణముతో వ్రాయబడిన ఉత్తమగ్రంథమునకు విశ్వవిద్యాలయమువారిచే సుమారు రు 500/- ల బహుమతి యివ్వబడును. కావలసిన వివరములతో వ్యాసము రిజిస్ట్రారుగారికి 1943-వ సం॥ ఆగస్టు 1-వ తేదిలోగా అందునట్లు పంపవలెను. మిగతా విషయములకు వ్రాసి కనుగొనవచ్చును.

(అనుమతిని)

యూనివర్సిటీ బిల్డింగ్సు, నీరాగ్, మదరాసు. 28 ఆగస్టు 1945. } W. McLEAN, Registrar.

అందరికీ వుచితము

ఇండియన్ పెన్ న్యూ మాడల్

మరియు ఒక బొమ్మల గోడక్యాలెండరు మిర్యా న్యూ గోల్డు ఆభరణముల సచిత్రమైన కాటలాగుతో వుచితంగా యివ్వబడును. 4 జతల ఫ్యాన్సీ గాజులు, బొంబాయి ఫ్యాషన్ ఒక చేతివుంగరం, ఒక జత నెవి పోసులు, గొలుసుతో ఒక లాకెటు, యీ కన్సెషన్ తీసివేయకముందు వ్రాసికొను వారికి పంపబడును.

HOUSE OF COMMERCE,
6 (2-150) P. O. 345, Lahore.

"వివాహపు పట్టా"

మీ కుమార్తెకు

మీ కుమార్తెకు ఒక వివాహపుపట్టా అవసరము. కట్నపు ఆచారం రద్దయినప్పటికీ గూడ యిది అవసరమే. ఈ కట్నసంపద్ధతి యిప్పుడు దోషభూయిష్టంగా వున్నప్పటికీ, అనాదిలో దీనిని యేర్పరచిన తత్వదృష్టుల వుద్దేశ మేమిటంటే, దీనివల్ల తమ మర్దులకూతురు క్రొత్త యింటిలో సుఖంగా కాపురం చేసుగలదని వారి కోరిక. కాబట్టి సాధ్యమైనంత త్వరలో ఒక "వివాహపు పట్టా" వ్రాసికొనడం విశేషమైన పని.

ఇందుకుగాను ది మాడర్నుగా ఇంకా తెలుసుకొనండి

నేషనల్
ఇన్సూరెన్సు కంపెనీ లిమిటెడ్
7, కాన్సిలీ బజార్ స్ట్రీటు, కలకత్తా.

మదరాసు బ్రాంచి: నేషనల్ ఇన్సూరెన్సు బిల్డింగ్సు, 362, నైనాబజారురోడ్డు, ఎస్ప్లనేడ్. సబ్ ఆఫీసులు: బెంగుళూరు మరియు మధుర.

తామర-గజ్జి-యెగ్జిమా గుర్తులకు అంటుకొని మరకకాదు.
అన్నిరకముల చర్మవ్యాధులు నయమగుటకు జెరంసు కుట్టర్ వాడుడు. కెమిస్టులవద్ద దొరకును.
డ్రాయిస్టులు:
పురాణదాస్ రాంధోన్‌దాస్ అండ్ సన్సు, సికింద్రాబాద్ (దక్కన్)



ఒరిస్సా రాష్ట్ర కాంగ్రెసు సేవక సమావేశం

కటక్, సెప్టెంబరు 1: ప్రభుత్వము రాజకీయ ఖైదీలందరిని విడుదల చేయవలసినదియూ, కానిచో దేశములో పరిస్థితులు కుదుటపడనియూ, వెంటనే శరణ్చంద్ర బోసును మరణ పర్యంతము మెచ్చవలెనని ఒరిస్సా రాష్ట్ర కాంగ్రెసు సేవక సమావేశము తీర్మానము కావించెను.

నరకృష్ణచౌదరి తీర్మానాన్ని బలపరచారు. 1942 ఆగస్టు సంఘటనలకు ఫలితముగా బరంపురం జయిలులో మరణ శిక్షనిధింపబడిన. లోభోనాయక్‌ను గూర్చి ప్రస్తావిస్తూనరకృష్ణచౌదరి సాధారణ ప్రజలు ఉద్యమంలో శ్రేష్ఠ త్యాగాలుకావించినారనీ, సాధారణ ప్రజల కంటె ఈ విషయంలో మనమే వెనుకపడి ఉన్నామనీ ఉద్ఘాటించారు.

ప్రచారకుల సమావేశం

కటకం, సెప్టెంబరు 1: రాజ్యాంగ పరిషత్తును స్థాపించుటకు పిలుపునట్లు చేసే ఉద్దేశ్యంతో రాబోవు ఎన్నికలలో కాంగ్రెసు పోటీ చేయుటం అవసరమని ఆచార్యా హరిదాస్ అధ్యక్షతను జరిగిన ఒరిస్సా రాష్ట్రీయ కాంగ్రెసు ప్రచారకుల సమావేశంవారు ఒక తీర్మానం గావించారు. కమ్యూనిస్టులు రాడికల్ డెమోక్రాట్లు మున్నగు యితర పార్టీలప్రోత్సాహంపై ఆగస్టు తీర్మానం విషయంలో కాంగ్రెసు ఆదేశాలకు విరుద్ధంగా వ్యవహరించిన కాంగ్రెసువారి చర్యలను ఖండిస్తూ మరొక తీర్మానం గావింపబడెను.

సమగ్ర గ్రామసేవ విభాగం బాగా నిర్వహించాలనికూడా సభవారు తీర్మానించారు. (అ. ప్రె.)

సిక్కులు - కాంగ్రెసు

సర్దార్ ఉజ్వలసింగ్ ప్రకటన

లాహోర్, సెప్టెంబరు 1: సర్దార్ ఉజ్వలసింగ్ (ఎమ్. ఎల్. ఏ) ఈక్రింది ప్రకటన పత్రికలకు విడుదల చేసెను:— అభ్యర్థులను నిలపడానికై పార్లమెంటరీబోర్డును స్థాపించవలెనన్న సూచన నా కంగీకారమే. వచ్చే ఎన్నికలు చాలా ప్రధానమైనవి; ఎందుచేతనంటే ఈ ఎన్నికలలోనే రాజ్యాంగపరిషత్తూ సభ్యులెన్నుకోబడతారు. రానున్న ఎన్నికలలో దేశస్వాతంత్ర్యానికి పంథ శ్రేయస్సుకూ పాటుపడే వారినే ప్రజ ఎన్నుకొనవలెను.

సిక్కులకూ కాంగ్రెసుకూ ఎట్టిజైవ వ్యవహారాలేదు. స్వాతంత్ర్య సమరంలో కాంగ్రెసుతోపాటు పంజాబ్ కూడా పోరాడుతుంది. సిక్కులు స్వాతంత్ర్య కామనగల యోధులు. మాతృదేశముపై వారికిగల ప్రేమ అపరిమితము:

సిక్కులు విడిగా ఎన్నికలలో పోటీచేసినప్పటికీ కాంగ్రెసు అపోహపడరాదు. సిక్కులందరూ మాస్టర్ తారాసింగ్ చేసిన విజ్ఞప్తివిషయమై తీవ్రముగా ఆలోచించవలసి యుంటుంది.

ఇప్పటి క్లిష్టపరిస్థితులలో సిక్కులు తమలోతామే చీలిపోయిన, సిక్కువర్గమంతకూ నాశము వాటిల్లగలదు. కాబట్టి సిక్కులందరూ తమ పరస్పర వైషమ్యాలు మరచిపోయి పంథ్‌ను బలపరుపవలెనని హృదయపూర్వకముగా విజ్ఞప్తిచేయుచున్నాను.

మదరాసు రేడియో

సెప్టెంబరు 6 గురువారం

(వి. యు. యం. 211 మీ.) ఉ॥ 8.30 మ॥ 2-30 కే. ఆర్. చంద్ర. మ॥ 1-0; సా॥ 6-0 టి. బలరామయ్య (క్లారినెట్) మ॥ 2-10; సా॥ 5-30 పలూర్ సుబ్రహ్మణ్యఅయ్యర్. మ॥ 3-0 హైస్కూలు పిల్లలకై తెలుగులో ప్రసారం. సా॥ 7-0; రా॥ 8-15 హెచ్. యం. వి. మదరాసు స్టూడియో ఆర్కెస్ట్రా. సా॥7-15; రా॥ 8-30 వి. మహాదేవయ్య రా॥ 10-0 రికార్డులు.

మదరాసు 2. ఉ॥ 7-40; మ॥ 2-5; తెలుగులో వార్తలు. సా॥ 7-0 భావి భారత సౌభాగ్యము (తెలుగుప్రసంగం) సా॥ 7.15 గ్రామీయులకై తెలుగులో ప్రసారం.

* * *

తిరుచినాపల్లి రేడియో

సా॥ 5-0 యం. కే. రసరాంతాళ్ (వీణ) సా॥ 6-0 మధుర షేక్ హుసేన్‌దీన్ రా॥8-0 కే. ఆర్. కుమారస్వామిఅయ్యర్. రా॥ 9-30 రికార్డులు.

కమ్యూనిస్టుల వైఖరి

శ్రీమతి కమలాదేవి అభిప్రాయాలు

మదరాసు, సెప్టెంబరు 4: "బ్రిటిషు అధికారులు ఇండియాలో ఎట్లయితే హిందువుల నొకసారి, ముస్లిములనొకసారి బలపరచి తమవులుపెంచి, దేశైక్యతను నెడగొట్టుచున్నారో చీనాలో కమ్యూనిస్టు నియాంగ్ కాయిషేకు పార్టీల విషయమున అమెరికనులు అట్లే చేయుచున్నారు." అని శ్రీమతి కమలాదేవి ఛటోపాధ్యాయగారు నిన్న సాయంకాలం ఆంధ్ర మహిళాసభయందు పత్రికాప్రతినిధులసభయందు ప్రశ్నలకు ప్రత్యుత్తరముగ తెలిపెను. చీనాలో యిప్పుడు రెండుపార్టీలు కలియుట సంతోషకరమనెను.

కమ్యూనిస్టుపార్టీనిగూర్చి తెల్పుచు, ప్రపంచమంతటి కమ్యూనిస్టులు కొంచెం కుడివైపునకు మరిలిరనెను. కేవలం ధనిక ప్రాబల్యదేశాలను అమెరికా బ్రిటనులతో రష్యా సఖ్యముచేసుకోకుండవల్ల యీ మార్పు సంభవించింది. అదివరకు అతివాదులుగ నుండి, కార్మికకష్టాలు తొలగించుటకు కంకణం కట్టుకొన్న కమ్యూనిస్టువర్గాలు, యిపుడు ఇండియాలో స్వాతంత్ర్య దీక్షగల కాంగ్రెసు పాలకులతో పోరాడుచున్నపుడు పాలకవర్గాన్ని బలపరచడం, పాకిస్తాన్ను బలపరచడం)కార్మికులను దిగనాడడం చేస్తున్నది. కాంగ్రెసులో చేరిన కమ్యూనిస్టులను నిబంధనలకు విరుద్ధంగా ప్రవర్తించినందుకు బొంబాయిలో క్రమచర్య గైకొనబడెను కాని, కాంగ్రెసుసంస్థలో కమ్యూనిస్టులకు ఆంక్ష లేదనెను.

అఖిలభారత మహిళాసభ భారత దేశైక్యతనే కోరుచున్నది కనుక పాకిస్తానను బలపరచదు. ఎన్నికలందు స్త్రీలకు ప్రత్యేక స్థానములు గాని, వివాహాన్ని బట్టి ఓటింగు అర్హత వుండడంగాని స్త్రీలు అంగీకరించరు. స్త్రీలు జనరలు ఎన్నికలందు పురుషులతో పోటీచేసి గెలుతురే గాని, ప్రత్యేక స్థానములందు పోటీచేయ నొల్లరనెను.

బిడ్డలకు ప్రత్యేకసంస్థ యేదీ లేదు. ఆట్టిది స్థాపించే యేర్పాటులు మన దేశంలో చేయరాదాయని 'బాల' సంపాదకులు సూచింపగ, కమలాదేవి గారు తమవుమన్న అపోనిదేమనులో నొకశాఖ బిడ్డలకై గలదనియు, బిడ్డలకు సంఘం ఎలా ఏర్పడింది, సంఘ కట్టుబాటులు, నివిక్సు శెర్వడం మంచిదనియు, 7 సం॥ యీడు లోపున నేర్పినవన్ని బాగా అంటియంటాయని తెలిపిరి. హిందూస్తాను సేవాదళమును కాంగ్రెసు పునరుద్ధరించునా, తద్వారా బిడ్డలకు శిక్షణహోయం చేయవచ్చుననిరి.

సినీమాపరిశ్రమ స్త్రీల ఔన్నత్యమునకు తోడ్పడుసాయని పెంకిపిల్ల సంపాదకులమగ, స్త్రీలకు పురుషులకు ఒకేవిధంగా తోడ్పడుననిరి. కాని ఫిల్ముల తయారీ మున్ముందు విపరీతంగా మారిపోవును. ఘంటాసియా అను ఫిల్ము యిందుకు నిదర్శనమనిరి. బొంబాయి టాకీసువారు ప్రచరిస్తున్న గ్రామజీవితం నిజమయింది కాదనియు, ఫిల్ములు తయారుచేయునపుడు ప్రజలకు జ్ఞానం ఎక్కువచేయడం పైదృష్టి వుండాలిగాని, ప్రచారదృష్టి దబ్బుచేయడం దృష్టిమాత్రమే యుండరాదనిరి.

శ్రీమతి దుర్గాబాయిగారు పత్రికాప్రతినిధులందరికి అల్పాహారవిందు చేసిరి.

మద్రాసు జిల్లా ఆంధ్ర మహాసభ

ఆంధ్రమహాసభ యొక్క సమావేశము అక్టోబరు 27, 28 తేదీలలో గుంటూరులో జరుపుటకు తీర్మానించియున్నారు.

ప్రాథమిక సభ్యులను చేర్చుటకు గడువు 25-9-45 తేదీ సా॥ 6 గంటల వరకు గలదు. ఆంధ్ర మహాసభలో ప్రాథమిక సభ్యత్వ రుసుము సం॥ 1 కి 0-1-0 ఒక అణా చొప్పున నిర్ణయింపబడినది. మద్రాసు పట్టణములోని ఆంధ్రులు వెంటనే ప్రాథమిక సభ్యులుగా చేరవలయును. 18 సంవత్సరములు దాటిన స్త్రీలు పురుషులు, అందరూ గవర్నమెంటు వుద్యోగములలో నున్నవారు సహా సభ్యులుగా చేరవచ్చును. సభ్యత్వఫారములు నారద్ద. 121 ఆదియప్ప నాయకన్ వీధి, జార్జిటవునులో పొందగలరు. వ్యవధి చాలా తక్కువగా యున్నది గాన మద్రాసులోని ఆంధ్రులందరూ తప్పక ప్రాథమిక సభ్యులుగా చేరి ఆంధ్ర మహాసభను బలపరచవలయును. మద్రాసులోని ఆంధ్రుల సంఖ్య నిరూపించవలయును.

తల్లా వెంకట రాఘవాచార్యులు,
ప్రధాన కార్యదర్శి.

సన్మాన నిరాకరణం

కె. కామరాజ నాడారుగారు, తమిళనాడు కాంగ్రెసు అధ్యక్షులు కార్పొరేషను సంఘంవారు తమ కీయదలచిన సివికు సన్మానము నిరాకరించుచు మేయరుకి ఉత్తరం వ్రాసిరి. పూండి రిజర్వాయరునకు కీ॥ శే॥ సత్యమూర్తిగారు కారకులయినా వారి పేరిడుటకు నిరాకరించిన కార్పొరేషను సంఘమువద్ద సన్మానము పొందుట తన కిష్టములేదని కారణం తెలిపిరి.

మెక్సికోలో కొత్త స్పానిష్ ప్రభుత్వం

దక్షిణ అమెరికా దేశాల వైఖరి

లండను, సెప్టెంబరు 2: ప్రధానిజోస్ బెంగాల్ నాయకత్వము క్రింద మెక్సికోలో కొత్తగా ఏర్పడిన కొత్తి స్పానిష్ ప్రజాప్రభుత్వాన్ని కొన్ని దక్షిణ అమెరికా దేశాలు త్వరలో అంగీకరించగలవని ఎంచబడుచున్నది. బ్రిటిషు విదేశాంగకార్యాలయం యీ ప్రభుత్వమును నామకంగా అంగీకరించక పోయినప్పటికీ, ఆచరణలో మాత్రం అంగీకార మెంచగినట్లే వ్యవహరిస్తున్నది.

స్పానిషు రిపబ్లిక్ కడపటి ప్రధాని డాన్ సెగ్రెస్ విదేశాంగమంత్రి అల్వారెజ్ డెల్ వాయోలు బొంగాల్ ప్రభుత్వములో చేర్చుకొనని కారణమున ఆ ప్రభుత్వ మునెడల మాస్కోకు అభిమానము లేదు. ఈ విషయమై మాస్కో ప్రభుత్వము అధికారికత్యాగ ఎట్టి అభిప్రాయం తెలుపకపోయినప్పటికి రష్యన్ పత్రికలు మాత్రం సోవియట్టు స్పానిష్ రిపబ్లికన్ సంస్థల విమర్శలను ప్రాముఖ్యంగా ప్రకటించాయి. ఈ కొత్తిప్రభుత్వము రష్యాకు ప్రతికూలముగా నుండటానికే పాపితే మైందని సోవియటు ప్రభుత్వవర్గాలు ఆలస్తున్నట్లు రూఢిగా తెలుపబడుచున్నది.

రిపబ్లికన్ నాయకులలో ఐక్యత లేని కారణంచేతనే ఫ్రాంకోఫలాంగ్ పక్షం అధ్వర్యంక్రింద డాన్‌జువాన్‌ను రాజు చేయుటకు తంటాలు పడుచున్నాడు. అయినప్పటికీ జనరల్ ఫ్రాంకో ప్రయత్నాలు సఫలమగునని స్పెయిన్ వ్యవహారాలు తెలిసినవారు భావించడం లేదు. కొలది వారాలలో స్పెయినులో ఫ్రాంకో ప్రభుత్వానికి క్లిష్టరోజులు రావచ్చునని వీరలు అభిప్రాయ పడుచున్నారు.

స్పెయిను ప్రభుత్వానికి మతగురువు విజ్ఞప్తి

మాడ్రిడ్, సెప్టెంబరు 2: స్పెయిను దేశంలో శాంతిప్రదమైన రాజ్యాంగ విధానం సుస్థిరంగా నుండడానికి ప్రభుత్వమూ, యితరులూ గతాన్ని మరచి దేశంయొక్క భావి భాగ్యోదయానికి యీ క్రిందివిధంగా వ్యవహరించడం మంచిదని స్పెయిను మతగురువు ప్రకటించాడు. దేశశాంతికి భంగకరముగా ప్రవర్తింపని ప్రతి స్పెయిను దేశీయుడు తిరిగి తన స్వదేశమును చేరుకోటానికి వసతుల నుకలుగజేయాలి. ప్రతివ్యక్తికీ తన వృత్తిని నిర్వహించుకోటానికి అవకాశం యివ్వాలి. ప్రస్తుత ప్రభుత్వాధికారులు అధికార బిరుదు వదలకుండా ఉండవచ్చు. అయినప్పటికీ వెనుక ప్రతికూలురుగా వ్యవహరించిన వారివిషయంలో ఔదార్యంజూపి మన్నించాలి. స్పెయిను అంతర్యుద్ధమునకు ఫ్రాంకో పక్షమునే క్యాతలిక్కులు ఆశీర్వదించియుండిరి.

కమ్యూనిస్టుపార్టీ పక్షియు అను కొట్టుట

బొంబాయి, సెప్టెంబరు 3: శంకర్ రావు డియోమాటింగునందు జరిగిన గలభాను గురించి తమ కథనమును తెలియజేస్తూ కమ్యూనిస్టుపార్టీ వారు లోకయుద్ధం అనేపత్రిక ప్రత్యేక సంచికను ప్రకటించారు. ఆ సంచికను నగరంలో అనేక ప్రాంతాలలో అమ్ముతుండగా ఎవరో వచ్చి వారిలో ఇరవైమందిని కొట్టారట. దెబ్బలుతగిలినవారిలో స్త్రీలుకూడా యున్నారట. మిస్ మాలతీనగార్‌కర్ అనే ఆమెను కత్తితో పొడవబోగా పార్టీసభ్యుడు అడ్డగిల్లాడట. ఆతనికి గాయమైంది. ఇంతవరకు ఇద్దరు అరెస్టయినారు. పోలీసులు శాంతిరక్షణకు జాగ్రత్త తీసికున్నారు.

మాంసం కరువు

మదరాసు, సెప్టెంబరు 3: మదరాసులో రెండురోజులయి మాంసం కరువుగా నుంది. శనివారంనాడు కార్పొరేషను వధ్యశాలయందు గొర్రెలను కొట్టనేలేదు. కమర్షియల్ టాక్సు అధికారులు మాంసవిక్రేతలందరు దినవారి లెక్కలు చూపాలని బలవంతం చేసినందుకు వారు దుకాణాలు మూసిరి. అందుచే చేపలధర పెరిగిపోయింది. మదరాసులో యిరవై కెన్నడు యిట్టికరువు రాలేదు.

మదరాసు జంతుప్రదర్శనశాలకు కలకత్తానుండి 1 సం. యీడుగల చిరుతపులి, 3 నెలల పులిపిల్ల వచ్చెయి.

రాధాభాయమ 30 సం. గర్భిణిస్త్రీ జనరలు ఆసుపత్రియందు ఒడలుకాలి శనివారం చేర్చబడెను. ఆమె వెంటనే కమలిపోయిరిడ్డను కనెను. సోమవారం చనిపోయెను. భర్త ఆమె చీరమంట ఆర్పుచుండగ చేతులు కాలినందున చికిత్సనొందుచున్నాడు.

ఉద్యోగులమార్పు

ది. బ. ఎన్. గోవిందరాజయ్యంగారు ఇరిగేషను ఛీఫ్ ఇంజనీరు డిశెంబరు 10 నుండి యింకో 3 నెలలు ఉద్యోగమునందుండుటకు కనుమతించబడిరి.

ఎ. జి. చార్లసుగారు, ఛీఫ్ రోడు ట్రాఫికుబోర్డు కార్యదర్శి 3 తేదీ నుండి 8 వారాలు సెలవొసంగబడిరి.

మదరాసు ధరలు

మదరాసు, సెప్టెంబరు 4:

వేరుసెనగ: (531 పౌ॥ బా॥ 1-కి ఎక్సు కొప్రా గిడ్డంగులు) క్రొత్తరకం పెషినెపట్నం డిలా అపిసువెం 75-12-0 76-8-0 వేరుసెనగనూనె (ఇంగ్లీషు కాండి 500 పౌను గంటి) 1-కి చెక్కురకం స్టాకులేదు ఎక్సుపెల్లర్ (పేల్చుటాక్సులో సహా) రు. 150-0-0 పెంకాయనూనె 38 పౌనుకు దబ్బా 1-కి 20-0-9 కొబ్బరి కాయలు (సిలోనురకం) 1100-కి 130-0-0 150-0-0: కెండోరకం కొరతవేరి 95-0-0: 105-0-0: ఆముదము (మిల్ డిలివరి) ఎక్సుపెల్లరు పర్ ఇంగ్లీషు కాండి 500 పౌనుబంగలు 195-0 0 చక్కెర: కాన్పూరు 51 0 1 51 10-4.

బంగారు: వెండి: నేటి మధ్యాహ్నం 1 గంటకు పవరను 1-కి (రెండ్లరధర) 49-4-0 పెట్లా బంగారు తులం 73 4 0. నీమవెండి తులము 100-కి (కెడి) 124 0 0 తులం వెండి 1-కి 1-4-6.

మద్రాసులో హవుమార్కెటు

ఇనుము కమ్మిరేలు 1" పౌను 1 కి 0-6-0 2" నుండి 3" 0-5-6 3½ నుండి 6" 0-5-0 ఇనుముకొయ్య మరచీలలు షిలింగు 1 కి 0-14-0 నుండి రూ 1. గొట్టంనూతుల పంపులు 1¼" 1½" రూ 8 నుండి 12-0-0 బసాయిలయిత్రడిమూరలు ½" రూ 2. ¾" రూ 2-8-0 యం. యస్. ఉక్కుదబరపు పట్టెలు హండ్రెడ్‌వెయిట్ 1 కి రూ 17-8-0 యం. యస్. ఆక్సిల్ పట్టెలు హండ్రెడ్‌వెయిట్ 1 కి రూ 17-8-0 యం. యస్. రౌండు రేకులు హండ్రెడ్‌వెయిట్ 1 కి ¼" రూ 22-8-0 ⅜" రూ 20 ¼" పైగా రూ 17-8-0 గాల్వనైజ్డు రేకులు 26 బి. డబ్ల్యూ జి. (హండ్రెడ్‌వెయిట్ 1 కి) రూ 24-8-0 24 బి. డబ్ల్యూ. జి రూ 23-8-0 22 బి. డబ్ల్యూ. జి. రూ 23-8-0 మలామతిగెలు 16 బి. డబ్ల్యూ. జి. (పౌను 1-కి) రూ 6-6 8 బి. డబ్ల్యూ. జి. 0 5-6 యం. యస్. అడ్డ గడియలు మరలు పౌ 1 కి ¾" రూ 1 ¼" పైగా 0-6-0 నుండి 0-12-0 ఇత్తడి గుండ్రనికడ్డీలు పౌను 1 కి ¼" నుండి ½" రూ 2-8-0 ½" పైగా రూ 2-8-0 రాగి గుండ్రనికడ్డీలు పౌను 1-కి ¾" నుండి ½" రూ 2¼" పైగా రూ 2-0-0.

ఈశ్వరస్ "గనోక్వెల్"
అన్నిసైగలనుఅద్భుతముగతగ్గించును
(అన్నిమందులషాపులలో)
ఈశ్వరఫార్మసీ, రాజమండ్రి.

విజయ సింధూరము
(రిజిష్టరు)
స్త్రీలహిస్టీరియా, కుసుమ వ్యాధులను హరించును.
తులము రు. 4-0-0.
శ్రీకృష్ణ ఆయుర్వేద ఫార్మసీ
హెడ్డాఫీసు: ఏలూరు.

ఒకదినమునకు రూ 34,00,000
ఋణముగా నివ్వబడుచున్నది

నూటికి 3 చొప్పున వడ్డీనిచ్చే మొదటి విక్టరీ ఋణము విషయములో 11 నెలలకంటె తక్కువ కాలపరిమితిలోనే 112 కోట్లరూపాయలకు మించిన దనము ఋణముగా యివ్వబడినది. ఇది 1945వ సం॥ ఫిబ్రవరిలో తిరిగి తీసికొనబడినది.

నూటికి 3 చొ॥న వడ్డీనిచ్చే (1959-61) రెండవ విక్టరీ ఋణము లాభకరమైన షరతులమీద ఇండియాదేశమునకు డబ్బును అప్పుగానిచ్చు మరియొక అవకాశమును మీకు ఇచ్చుచున్నది. మీరు మీ దేశమునకు సేవ చేయుచున్నారు, ధరలను తగ్గించుటకు సహాయపడుచున్నారు. నూటికి సంవత్సరము 15 3 చంతుల చొప్పున యీయబడు లాభములో ఆదాయపు పన్నును త్రోసివేసి మిగిలిన మొత్తమును సంవత్సరములో రెండుసార్లు మీ పైదిలాసమునకు పంపబడును.

ఎంత మొత్తమునైనను మీరు ఈ ఋణములో వినియోగించవచ్చును. 1959వ సం॥ ఆగస్టు 15వ తేదికి ముందుగా కాకుండను, 1961వ సం॥ ఆగస్టు 15వ తేదికంటె ఆలస్యము కాకుండను అసలు విలువ చొప్పున తిరిగి చెల్లింపుటకు గవర్నమెంటువారు హామీనిచ్చిరి. ఈ పద్ధతి మీరు మీ మూలధనమును పుచ్చుకొన కోరునెడల ఋణము మార్కెటులో యెప్పటికప్పుడు క్రయదగును. మీరు ఆదాయపుపన్ను చెల్లింప నవసరము లేకున్నను, తక్కువరేటు చొప్పున చెల్లింపవలసియున్నను, మీరు పన్నుమినహాయింపు పుచ్చుకొనవచ్చును.

ఈ ఋణమును కొనుటకు మీబ్యాంకర్లకు లేక బొంబాయి, కలకత్తా, మదరాసు, ఢిల్లీ, కాన్పూరులోని రిజర్వుబ్యాంకు ఆఫ్ ఇండియాలో, యితర స్థలములలో ఇంపీరియల్ బ్యాంకు ఆఫ్ ఇండియావారి శాఖలలో, లేక యే గవర్నమెంటు ట్రెజరీలోనైనను దరఖాస్తుపెట్టుకొనుడు.

AAA 223

డబ్బును కూడబెట్టి అప్పుగానీయండి
నూటికి 3 చొప్పున వడ్డీనిచ్చే
1959-61వ సం॥ల
రెండవ విక్టరీ
ఋణమును కొనుడు
గవర్నమెంటు ఆఫ్ ఇండియా సైనాన్సు డిపార్టుమెంటువారిచే జారీచేయబడినది.

GENERAL MOTORS CARS ARE WORTH WAITING FOR



GENERAL MOTORS INDIA LIMITED
P.O. BOX 39 - BOMBAY

Edited, Printed & Published by S. Sambhu Prasad at the Andhra PatrikaPress, No. 7, Thambu Chetty Street, G. T. Madras.